News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :244 | ఖమ్మం | శనివారం, అక్టోబర్ 19, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## స్కిల్ యూనివర్సిటీకి అదానీ భూరి విరాళం



- సీఎం రేవంత్‌కు రూ.100 కోట్ల చెక్కు అందజేత
- సీఎం రేవంత్‌రెడ్డికి విరాళం చెక్కును అందజేస్తున్న గౌతమ్ అదానీ.. చిత్రంలో కరణ్ అదానీ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఫౌండేషన్ భూరి విరాళాన్ని ప్రకటించింది. ఈ మేరకు అదానీ గ్రూపు సంస్థల ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి రూ.100 కోట్ల విలువైన

వివరాలు 2లో..


## రేవంత్ రెడ్డికి బంపరాఫర్...

### అది చెబితే రూ.50 లక్షలు పట్టే తళతళలాడే బ్యాగ్ కొనిస్తా



- 'రిజువనేషన్' అనే పదానికి సీఎం స్పెల్లింగ్ చెబితే బ్యాగ్ కొనిస్తానని ఆఫర్
- ఢిల్లీకి తీసుకువెళ్లడానికి రేవంత్ రెడ్డికి బ్యాగులు అవసరమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ తరఫున బ్యాగ్‌ను బహుమతిగా ఇస్తామని వెటకారం

వివరాలు 2లో..



పాలమూరు యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్

కాకతీయ వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి

తెలుగు యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ యాదగిరి రావు నియామకం

# 9 వర్సిటీలకు వైస్‌చాన్స్‌లర్లు

## ఉస్మానియాకు కుమార్ మొగ్గారామ్

తెలంగాణలోని తొమ్మిది యూనివర్సిటీలకు కొత్త వైస్ ఛాన్స్‌లర్‌లను నియమిస్తూ తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు. పాలమూరు వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్, కాకతీయ యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ఎం.కుమార్, శాతవాహన యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, తెలుగు యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ నిత్యానందరావు, మహాత్మా గాంధీ వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్, తెలంగాణ యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ యాదగిరి రావు, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీగా అల్దాస్ జానయ్య, శ్రీ కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ వర్సిటీ వీసీగా ప్రొఫెసర్ రాజిరెడ్డి నియమితులయ్యారు.

### రాష్ట్రంలోని వివిధ వర్సిటీల చాన్సలర్ల వివరాలు

| వర్సిటీ | వైస్‌చాన్స్‌లర్ |
|---|---|
| ఉస్మానియా | కుమార్ మొగ్గారామ్ |
| కాకతీయ | ప్రతాప్ రెడ్డి |
| తెలంగాణ | యాదగిరిరావు |
| శాతవాహన | ఉమేష్ కుమార్ |
| పాలమూరు | జీఎన్ శ్రీనివాస్ |
| మహాత్మాగాంధీ | అల్తాఫ్ హుస్సేన్ |
| తెలుగు వర్సిటీ | నిత్యానందరావు |
| అగ్రి వర్సిటీ | అల్దాస్ జానయ్య |
| హార్టికల్చర్ వర్సిటీ | రాజి రెడ్డి |

## గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

- పరీక్ష రాశాక పిటిషన్‌లా?
- ఇప్పటికే రెండుసార్లు రద్దయ్యాయి ఇలా ఎన్నేళ్లు?
- సింగిల్ జడ్జి తీర్పు సబబే
- అప్పీలును కొట్టివేసిన హైకోర్టు




'2022 నాటి గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేస్తున్నట్లు ఫిబ్రవరిలో వెబ్‌నోట్ పెట్టినపుడు కోర్టును ఆశ్రయించకుండా ఆరు నెలలకు అదీ ప్రిలిమ్స్ పరీక్ష రాశాక కోర్టును ఎలా ఆశ్రయిస్తారు. నోటిఫికేషన్ జారీ చట్టవిరుద్ధమన్నప్పుడు పరీక్ష రాయకముందు ఎందుకు కోర్టును ఆశ్రయించలేదు. ఇప్పటికే రెండుసార్లు రద్దయ్యాయి. ఎన్నేళ్లు ఇలా వివాదాలు కొనసాగించాలి. వీటిని అనుమతిస్తే కొత్త అభ్యంతరాలతో మరోసారి మరికొందరు కోర్టును ఆశ్రయిస్తారు. అభ్యర్థుల్లో నైరాశ్యం పెరిగిపోతోంది. ఆత్మహత్యా యత్నాలు జరుగుతున్నాయి. మొదటిసారి 5 లక్షల మంది హాజరైతే రెండుసార్లు రద్దయ్యాక ఆ సంఖ్య 3 లక్షలకు పడిపోయింది. ఇప్పుడు మళ్లీ వాయిదా అంటే కుదరదు. ప్రశ్నలకు సరైన సమాధానాలు నిపుణులు చెప్పాలిగానీ కోర్టులు కాదు."

వివరాలు 2లో..

## పాఠశాల విద్యలో జీఓ 117 రద్దు

- వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు
- ప్రతి శుక్రవారం ఒక్కోసమస్యపై సమావేశం
- ఉపాధ్యాయ సంఘాల నాయకులతో డైరెక్టర్ విజయరామరాజు చర్చలు



వివరాలు 2లో..

మంత్రులే దించేయాలని చూస్తున్నారు...

## రేవంత్ రెడ్డి జాగ్రత్తపడాలి

### బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



- రేవంత్ రెడ్డిపై ప్రజల్లో వ్యతిరేకత రావాలని మంత్రులే చూస్తున్నారన్న సంజయ్
- ఆయనను పీఠం నుంచి దింపేయాలని గోతికాడ నక్కల్లా చూస్తున్నారని వ్యాఖ్య
- హైడ్రా, మూసీ, గ్రూప్-1 అంశాల్లో రేవంత్ రెడ్డి జాగ్రత్తపడాలని సూచన

ప్రజల్లో రేవంత్ రెడ్డిపై వ్యతిరేకత రావాలని కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులే చూస్తున్నారని, ఆయన జాగ్రత్తపడకపోతే చిక్కులు తప్పవని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయనను పీఠం నుంచి దింపేయాలని గోతికాడ నక్కల్లా మంత్రులు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. హైడ్రా, మూసీ,

వివరాలు 2లో..


## నిరసనలు.. ర్యాలీలతో హెూరెత్తిన అశోక్‌నగర్

### అడ్డుకుని లాఠీలు ఝుళిపించిన పోలీసులు

### గ్రూప్ 1 వాయిదా వేయాలని వీధుల్లోకి అభ్యర్థులు

: గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల వాయిదా, జీవో 29ని రద్దు చేయాలని కోరుతూ.. ప్రిలిమ్స్ ఉత్తీర్ణులు సహా వారికి మద్దతుగా నిరుద్యోగ అభ్యర్థులు హైదరాబాద్‌లో మూడు రోజులుగా కొనసాగిస్తున్న నిరసనలు శుక్రవారం తారస్థాయికి చేరాయి. ఈ క్రమంలో అశోక్‌నగర్, గాంధీనగర్‌లోని వీధులన్నీ విద్యార్థులు, పోలీసులతో కిక్కిరిసిపోయాయి. తొలుత శుక్రవారం మధ్యాహ్నం ఇందిరాపార్కు వద్ద మెరుపు ధర్నా చేసేందుకు

వివరాలు 2లో..




## న్యాయం గెలిచిందంట... మరి వీటి సంగతేంటి?

### చంద్రబాబుపై జగన్ విమర్శనాస్త్రాలు

- తాడేపల్లిలో జగన్ మీడియా సమావేశం
- ఇటీవల స్కిల్ కేసులో ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ
- చంద్రబాబుకు ఈడీ క్లీన్ చిట్ ఇచ్చిందంటూ టీడీపీ ట్వీట్
- తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన జగన్
- చంద్రబాబుకు, టీడీపీకి, కొన్ని మీడియా సంస్థలకు ప్రశ్నల వర్షం

వివరాలు 2లో..

వైసీపీ అధినేత జగన్ నేడు తాడేపల్లిలో మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబు పైనా, తెలుగుదేశం పార్టీ పైనా, కొన్ని మీడియా సంస్థల పైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల ఈడీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కొందరి ఆస్తులు అటాచ్ చేయగా...



## ఎమ్మెల్యేలపై కేసులు పెట్టాను... చంపేస్తామంటూ బెదిరిస్తున్నారు

- ఇప్పటి వరకు తనను బెదిరించినవాళ్లు పోయారే తప్ప తనకేమీ కాలేదన్న కేఏ పాల్
- ప్రజలకు మంచి చేయాలని తపనపడే తనపై కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ పైనా విమర్శలు

:తాను తెలంగాణ లోని పదిమంది ఎమ్మెల్యే లపై కేసు పెట్టానని... దీంతో కేసులు ఉపసంహరించుకోవా లంటూ తనకు బెదిరింపులు వస్తు న్నాయని... చంపేస్తామని హెచ్చరిస్తున్నా రని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..



## తక్కువ ధరకే వంట నూనె అందించాలని నిర్ణయించాం



- విజయవాడ వంట నూనె దిగుమతిదారులతో మంత్రి నాదెండ్ల సమావేశం
- కూటమి ప్రభుత్వం ప్రజలకు భారీ ఊరట కలిగించిందన్న నాదెండ్ల
- ప్రజల నుంచి సబ్సిడీ వంట నూనెకు ఆదరణ పెరుగుతోందని వెల్లడి

వివరాలు 2లో..

# గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

గ్రూప్-1 పరీక్షల నోటిఫికేషన్ జారీని, కీలో తప్పులున్నాయని, పరీక్షలను రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి హైకోర్టు నిరాకరించింది. సింగిల్ జడ్జి తీర్పులో జోక్యం చేసుకోవడానికి తగిన కారణాలు లేవని తేల్చి చెప్పింది. ప్రిలిమినరీ పరీక్ష కీలో తప్పులున్నందున పరీక్షను రద్దు చేసి తాజాగా నిర్వహించేలా ఆదేశించాలన్న అభ్యర్థనను తిరస్కరిస్తూ సింగిల్ జడ్జి ఈనెల 15న ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జి.దామోదర్‌రెడ్డి, మరికొందరు హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ అభినంద్‌కుమార్ షావిలి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫిబ్రవరిలో పాత నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని, అప్పుడు కొత్త నోటిఫికేషన్‌పై అభ్యంతరం చెప్పని పిటిషనర్లు పరీక్షలు రాసిన తరువాత కోర్టును ఆశ్రయించడాన్ని తప్పుబట్టింది. అదీ ఫలితాలు విడుదల చేసిన తరువాత కోర్టుకు వచ్చారని, 8 మంది పిటిషనర్లలో ఇద్దరు మెయిన్స్‌కు అర్హత సాధించారని, కేవలం ఆరుగురు అభ్యంతరాలపై లక్షల మంది హాజరయ్యే పరీక్షలను నిలిపివేయలేమంది. 6,147 అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించిందని, కమిటీ ఆమోదించిన తరువాతే కమిషన్ తుది కీ విడుదల చేసిందని పేర్కొంది. మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిలో 31,383 మంది అంటే దాదాపు 90 శాతం మంది హాల్‌టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకున్నారంది. మరో రెండు రోజుల్లో జరగనున్న పరీక్షకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారని, ఈ దశలో వాయిదా వేయలేమని తేల్చి చెప్పింది.

### స్వతంత్ర కమిటీతో కీ రూపొందించేలా ఆదేశాలివ్వండి..

అంతకుముందు అభ్యర్థుల తరపు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ హైకోర్టు తీర్పు ప్రకారం గత నోటిఫికేషన్ ఆధారంగానే పరీక్ష నిర్వహించాల్సి ఉండగా తాజా నోటిఫికేషన్ జారీ చేయడం సరికాదన్నారు. దీనివల్ల గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, కొత్తగా ఏర్పడిన అదనపు ఖాళీలకు ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేసి ఉండాల్సిందని పేర్కొన్నారు. తాజా నోటిఫికేషన్‌తో అభ్యర్థుల సంఖ్య పెరిగిందన్నారు. కీలో తప్పులున్నాయని, వీటిపై స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేసి కీ రూపొందించేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఎస్టీ రిజర్వేషన్లు 6 నుంచి 10 శాతానికి పెంచడంతో రిజర్వేషన్లు 62 శాతానికి చేరుకున్నాయన్నారు. పరీక్షను రద్దు చేసి తాజాగా నిర్వహించేలా ఆదేశించాలని కోరారు. ప్రభుత్వం, కమిషన్ తరపు న్యాయవాదులు వాదన వినిపిస్తూ అభ్యర్థులు లేవనెత్తిన అన్ని అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించిన తర్వాత రెండు ప్రశ్నలను తొలగించి తుది కీ విడుదల చేశామన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి సరైన కారణాలను చూపడంలో అప్పీలుదారులు విఫలమయ్యారని పేర్కొంది. మెయిన్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కమిషన్‌కు సూచిస్తూ అప్పీళ్లను కొట్టివేసింది.

### సుప్రీంకోర్టును ఆశ్రయించిన గ్రూప్-1 అభ్యర్థులు

దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరిలో ప్రభుత్వం జారీచేసిన జీవో 29ని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఈ కేసును వారి తరపు న్యాయవాది ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ముందు మెన్షన్ చేశారు. విషయానికున్న అత్యవసరత దృష్ట్యా వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. ఇందుకు న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ స్పందిస్తూ సోమవారం విచారణ చేపడతామని చెప్పారు. ఆ తర్వాత అభ్యర్థులు విలేకర్లతో మాట్లాడుతూ హైడ్రా గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి జీవో 29వల్ల నష్టపోయే విద్యార్థులవైపు నిలబడాలని కోరారు.

# నిరసనలు.. ర్యాలీలతో హోరెత్తిన అశోక్‌నగర్

- మొదటి పేజి తరువాయి

వెళ్తున్న అభ్యర్థులను గాంధీనగర్, అశోక్‌నగర్‌లలో భారీగా మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. వారి రాకను పసిగట్టిన విద్యార్థులు పలువీధుల గుండా ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు సైతం పరుగెత్తుకుంటూ అభ్యర్థులను చెదరగొట్టారు. ఈ క్రమంలో కొందరిపై లాఠీలనూ ఝుళిపించారు. దీంతో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం అభ్యర్థులంతా ఎక్కడికక్కడ నిరసనలతో హోరెత్తించడంతో.. వారిని అదుపుచేయడం పోలీసులకు కష్టతరంగా మారింది. మధ్య మండలం డీసీపీ అక్షాన్ష్ యాదవ్, చిక్కడపల్లి ఏసీపీ రమేశ్‌కుమార్ సిబ్బందితో కలిసి లాఠీలు పట్టుకొని విద్యార్థులను చెదరగొట్టారు. కొందరు అభ్యర్థులు సమీపంలోని దుకాణాలు, బేకరీల్లోకి, చాయ్ దుకాణాలలోకి వెళ్లగా.. పోలీసులు కూడా వాటిల్లోకి ప్రవేశించి వారందరినీ బయటకులాక్కొచ్చి అదుపులోకి తీసుకుని నగరంలోని వివిధ ఠాణాలకు తరలించారు. అదేసమయంలో అశోక్‌నగర్ క్రాస్‌రోడ్డులో ధర్నాకు యత్నించిన అభ్యర్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

### ఆందోళనకారులపై లాఠీ ఝుళిపిస్తున్న పోలీసులు

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అభ్యర్థులపై లాఠీఛార్జికి వ్యతిరేకంగా గాంధీనగర్‌లోని ఎస్బీఐ, ఆంధ్రాకేఫ్ సమీపంలో, ఆర్టీసీ క్రాస్‌రోడ్డు ఇందిరాపార్కు రోడ్డులో నిరుద్యోగులు చేపట్టిన నిరసనకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, నేతలు మద్దతు పలికారు. పోలీసులు వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు.

### కిషన్‌రెడ్డిని కలిసిన అభ్యర్థులు

ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి శుక్రవారం ఉదయం గాంధీనగర్‌కు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని గ్రూప్స్ అభ్యర్థులు కలిశారు. ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను వాయిదావేయడం, జీవో నం.29ను రద్దు చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అభ్యర్థించారు. వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఆయన.. సంబంధిత డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభ్యర్థులకు న్యాయం జరిగేలా తనవంతు కృషిచేస్తానని చెప్పారు.

# న్యాయం గెలిచిందంట... మరి వీటి సంగతేంటి?

- మొదటి పేజి తరువాయి

న్యాయం గెలిచిందంటూ టీడీపీ ట్వీట్ చేసింది. దీనిపై జగన్ విమర్శనాస్త్రాలు సంధించారు. "నిజం నిలిచిందంట... న్యాయం గెలిచిందంట... స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అక్రమ కేసు పెట్టిన జగన్ కి చెంపపెట్టులా, చంద్రబాబు గారికి ఎటువంటి సంబంధం లేదని ఈడీ క్లీన్ చిట్ ఇచ్చిందని ఆ ట్వీట్ లో రాసుకున్నారు. నిజంగా ఏమైనా బుద్ధి, జ్ఞానం ఉన్నాయా? మనుషులను ఏమనుకుంటున్నాడు? మనుషులకు చదువు రాదనుకుంటాడా? మనుషులు చదవలేరనుకుంటాడా? మనుషులకు అసలేమీ తెలియదనుకుంటాడా? ఎంత ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 మీడియా సామ్రాజ్యం ఆయనకు ఉంటే మాత్రం, ఎంతగా గోబెల్స్ ప్రచారం చేయగలనన్న అతి విశ్వాసం ఆయనకు ఉంటే మాత్రం... ఈ మాదిరిగా వక్రీకరించడం అన్నది ఎవరు చేయగలుగుతారు?

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో నిందితుల ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తే, దీనికి సమాధానం ఏంటంటే చెప్పడు. సోషల్ మీడియాలో మాత్రం తనకు నచ్చినట్టుగా రాసుకుంటాడు... దీనికి ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 వత్తాసు పలుకుతాయి. చంద్రబాబు ఎందుకు ఈ విధంగా అబద్ధాలకు రెక్కలు కడుతున్నాడు? అసలు ఈడీ ప్రెస్ నోట్ లో ఎక్కడైనా క్లీన్ చిట్ అనే ప్రస్తావన ఉందా? సుమన్ బోస్, వికాస్ ఖాన్విల్కర్ లకు డబ్బులు ఎక్కడ్నించి వెళ్లాయి? వీళ్లకు ఈ డబ్బులు ఎవరిచ్చారు? నాడు చంద్రబాబు 13 చోట్ల సంతకాలు పెట్టి రూ.371 కోట్లు విడుదల చేయడం వాస్తవం కాదా? ఆ డబ్బులు మాకు ముట్టలేదు అని సీమెన్స్ కంపెనీయే చెప్పిన మాట వాస్తవం కాదా? తమకు ఎలాంటి డబ్బులు ముట్టలేదని జర్మనీకి చెందిన సీమెన్స్ ఒరిజినల్ కంపెనీ నోయిడాలోని మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇవ్వడం వాస్తవం కాదా?

ఆ డబ్బు పుణే నుంచి హైదరాబాద్ వెళ్లినట్టు సీమెన్స్ సంస్థ అంతర్గత విచారణలో వెల్లడి కాలేదా? ఇలా బయటికి వెళ్లిన డబ్బులను దారిమళ్లించిన మాట వాస్తవం కాదా? అలా బయటికి వెళ్లిన సొమ్ము తిరిగి హవాలా మార్గంలో చంద్రబాబు జేబులోకి చేరడం వాస్తవం కాదా? రాబోయే రోజుల్లో చంద్రబాబును, ఆయన పీఎస్ శ్రీనివాస్ ను ఈడీ అరెస్ట్ చేయదా? దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకోవడం అంటే ఇది కాదా? తాము చంద్రబాబు ఆదేశాల మేరకు డబ్బు విడుదల చేశామని ఇద్దరు ఐఏఎస్ అధికారులు 164 సెక్షన్ కింద మేజిస్ట్రేట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు... ఇది వాస్తవం కాదా? మరి, కళ్లెదుటే ఇవన్నీ కనిపిస్తుంటే చంద్రబాబు ఏమంటున్నాడు... నిజం నిలిచింది... న్యాయం గెలిచిందంట!" అంటూ జగన్ తూర్పారబట్టారు.

# తక్కువ ధరకే వంట నూనె అందించాలని నిర్ణయించాం

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు వంట నూనె దిగుమతిదారులతో సమావేశం నిర్వహించారు. విజయవాడ సివిల్ సప్లయ్స్ భవనంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు భారీ ఊరట కల్పించిందని తెలిపారు. పెరిగిన ధరల నుంచి ప్రజలను కాపాడేందుకు తక్కువ ధరకే వంట నూనెను అందించాలని నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అందులో భాగంగా పామాయిల్ లీటరు రూ.110... సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124కే ప్రజలకు అందుబాటులో ఉంచామని నాదెండ్ల వివరించారు. ప్రజల నుంచి సబ్సిడీ వంట నూనెకు ఆదరణ పెరుగుతుందని అన్నారు. దీంతో దిగుమతి దారులు నుంచి ఇబ్బందులు లేకుండా సప్లయ్ పెంచడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచిన నేపథ్యంలో వంట నూనెల ధరలు పెరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలకు ఇబ్బందులు తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. వంట నూనెల దిగుమతి దారులు సప్లయ్ పెంచాలని, అదే సమయంలో సకాలంలో సప్లయ్ అందించాలని కోరామని వెల్లడించారు.

### కందిపప్పు సరఫరాదారులను నిలదీసిన మంత్రి

కందిపప్పు సరఫరాదారులతోనూ మంత్రి నాదెండ్ల సమావేశం నిర్వహించారు. మార్కెట్ ధరలకు కందిపప్పు కొనుగోలు చేసి సబ్సిడీ ధరలపై పేద ప్రజలకు కందిపప్పు సరఫరా చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి సరఫరా దారులు సహకరించక పోవడాన్ని మంత్రి నాదెండ్ల అసహనం వ్యక్తం చేశారు.

టెండర్ లో పేర్కొన్న విధంగా పూర్తి స్థాయిలో కందిపప్పు సరఫరా చేయాలని, అదే విధంగా నాణ్యమైన కందిపప్పు సరఫరా చేయకపోతే చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

ప్రజల కోసం కూటమి ప్రభుత్వం నష్టాన్ని భరిస్తూ సబ్సిడీ పై కందిపప్పు అందించాలనే ఆశయంతో పనిచేస్తుందని అందుకు అందరూ సహకరించాలన్నారు. కందిపప్పు సరఫరా చేయడానికి ఇబ్బందులు ఉంటే తెలపాలన్నారు. కందిపప్పు సరఫరా విషయంలో జరిగిన జాప్యంపై సరఫరా దారులు చెప్పిన అంశాలను మంత్రి నాదెండ్ల తోసిపుచ్చారు.

# ఎమ్మెల్యేలపై కేసులు పెట్టాను... చంపేస్తామంటూ బెదిరిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా ఓ నేత తనను చంపేస్తానని బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటి వరకు తనను బెదిరించిన వాళ్లు పోయారే తప్ప తనకు ఏమీ కాలేదన్నారు.ప్రజలకు ఏదో మంచి చేయాలని తపనపడే తనపై కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ఉన్న సెక్యూరిటీని కూడా తొలగించుకున్నానని... ఇక తనకు దేవుడే రక్షణ అని అన్నారు. తనపై కుట్రలు పన్నినవారు బాగుపడరని, చంపాలని కుట్ర చేస్తున్నవారు కచ్చితంగా చస్తారని పాల్ శపించారు.గ్రూప్-1 విద్యార్థుల డిమాండ్‌ను కేఏ పాల్ సమర్థించారు. విద్యార్థులకు రెండు నెలల సమయం ఇస్తే నష్టమేమిటని ప్రశ్నించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మలేదని, అందుకే ఓడిపోయిందన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట ఉంటే తెలంగాణకు మంచి జరుగుతుందని జోస్యం చెప్పారు.

### చంద్రబాబు పైనా విమర్శలు

బాబు రావాలి... జాబు రావాలని ఎన్నికలకు ముందు నినాదం ఇచ్చినప్పుడే... చంద్రబాబు వస్తే ఏదీ జరగదని చెప్పానని తెలిపారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరగలేదనే విషయం తెలిశాక ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏపీలో మంత్రులు, మాజీ మంత్రులు మద్యం వ్యాపారంలో వాటాలు అడుగుతున్నారని ఆరోపించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో పరిమితికి మించి ఖర్చు చేసే వారిని జీవితకాలం సస్పెండ్ చేయాలని వ్యాఖ్యానించారు. ఈవీఎంల బదులు బ్యాలెట్ పేపర్లే ఉపయోగించాలని సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు.

# మంత్రులే దించేయాలని చూస్తున్నారు... రేవంత్ రెడ్డి జాగ్రత్తపడాలి

- మొదటి పేజి తరువాయి

గ్రూప్-1 విషయంలో రేవంత్ రెడ్డి జాగ్రత్తపడాలని, లేదంటే ఇబ్బందులు తప్పవని అలర్ట్ చేశారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... ప్రజల పట్ల, విద్యార్థుల పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా, రాక్షసంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వం చిల్లర రాజకీయం చేస్తోందని, పేదల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు.

# స్కిల్ యూనివర్సిటీకి అదానీ భూరి విరాళం

- మొదటి పేజి తరువాయి

చెక్కును అందజేశారు. అదానీ పోర్ట్స్ అండ్ ఎస్.ఈ.జడ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ అదానీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యలో జీఓ 117 రద్దు

వైకాపా హయాంలో పాఠశాల విద్యలో అల్లకల్లోలం సృష్టించిన జీఓ-117ను వచ్చే విద్యా సంవత్సరం నుంచి రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తరగతుల విలీనం, ఉపాధ్యాయుల సర్దుబాటు, టీచర్లకు వారానికి 42 పీరియడ్ల బోధన, ప్రాథమిక స్థాయిలో 20 మందికి ఒక టీచర్ లాంటి వాటిని అమలు చేసేందుకు తీసుకొచ్చిన ఈ జీఓతో పాఠశాల విద్య సర్వనాశనమైంది. గత ఎన్నికల సమయంలో ఈ జీఓను రద్దు చేస్తామని ఎన్డీయే కూటమి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి దీన్ని రద్దు చేసి, ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకునేందుకు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో డైరెక్టర్ విజయరామరాజు శుక్రవారం ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో విలీనం చేసిన 3, 4, 5 తరగతులను వెనక్కి తీసుకుంటే విద్యార్థులు, ఉపాధ్యాయులకు కలిగే ఇబ్బందులు, తల్లిదండ్రుల నుంచి వచ్చే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ప్రతి మేజర్ పంచాయతీలోనూ ఒక మోడల్ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు డైరెక్టర్ వెల్లడించారు. యాప్‌లను వీలైనంత వరకు సరళీకరించి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. నవంబరు 11న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల దినోత్సవం, నవంబరు 14న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల మెగా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని వెల్లడించారు.

### పదోన్నతులు, బదిలీలపై వచ్చే వారం చర్చ

ఇక నుంచి రెండు నెలలపాటు ప్రతి శుక్రవారం ఉపాధ్యాయ సంఘాలతో ఒక్కో అంశంపై చర్చించి, అభిప్రాయాలు తీసుకోనున్నట్లు విజయరామరాజు తెలిపారు. వచ్చే వారం పదోన్నతులు, బదిలీలపై చర్చించాలని నిర్ణయించారు. ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు నిర్వహించాలని నిర్ణయించిన రెసిడెన్షియల్ శిక్షణను మార్చాలని నాయకులు కోరారు. ఉపాధ్యాయులకు వారానికి 32 పీరియడ్లకు మించి బోధన విధులు ఉండకూడదని విన్నవించారు. 2017లో తెదేపా ప్రభుత్వం తీసుకొచ్చిన ఉత్తర్వులు-29, 42, 53 అమలు చేయాలని కోరారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా సబ్జెక్టు టీచర్లతోనే బోధించాలని విన్నవించారు. ఆంగ్ల మాధ్యమంతోపాటు తెలుగు మాధ్యమాన్ని అమలు చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 20 మించి ఉంటే ఇద్దరు ఎస్జీటీలను ఇవ్వాలని ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ కోరింది.

# రేవంత్ రెడ్డికి బంపరాఫర్...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాను ఓ బంపర్ ఆఫర్ ఇస్తున్నానని... 'రిజువనేషన్' అనే పదానికి ఆయన స్పెల్లింగ్ చెబితే రూ.50 లక్షలు పట్టే కొత్త బ్యాగు ఇస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. మూసీ నదిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేశారు.రేవంత్ రెడ్డి రూ.50 లక్షలతో తొమ్మిదేళ్ల క్రితం దొరికాడని, కానీ ఇప్పటి వరకు ఆయనకు శిక్ష పడలేదన్నారు. ఎవరు కసబో... ఎవరు ఏమిటో ప్రజలు తేలుస్తారన్నారు. దేశ భద్రతా వ్యవస్థకు సంబంధించిన నిర్మాణాలను అడ్డుకొని కేటీఆర్ మరో కసబ్‌లా కావాలనుకుంటున్నారా? అని నిన్న రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మాటలకు కేటీఆర్ పైవిధంగా కౌంటర్ ఇచ్చారు.

ఢిల్లీకి తీసుకువెళ్లడానికి రేవంత్ రెడ్డికి బ్యాగులు అవసరమన్నారు. కాబట్టి 'రిజువనేషన్' అనే పదానికి కింద పేపర్ చూడకుండా స్పెల్లింగ్ చెబితే తళతళలాడే కొత్త బ్యాగును ఇస్తానని వ్యంగ్యం ప్రదర్శించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఈ బహుమతి ఇస్తామని వెటకారంగా అన్నారు.

### గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

గ్రూప్-1 అభ్యర్థులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అశోక్ నగర్‌లో అభ్యర్థులపై జరిగిన లాఠీఛార్జీని ఆయన ఖండించారు. నిరుద్యోగులపై పోలీసులు జులుం ప్రదర్శించారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ తెలంగాణ ఉద్యమం నాటి అణిచివేత చర్యలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే అశోక్ నగర్ వచ్చి హామీలు ఇచ్చిన రాహుల్ గాంధీ... ఇప్పుడు పత్తాలేకుండా పోయారని విమర్శించారు.

### కేటీఆర్‌ను కలిసిన ఒమన్ అంబాసిడర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను భారత్‌లోని ఒమన్ అంబాసిడర్ ఇస్సా ఆల్ షిబానీ మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్ నివాసంలో ఆయనను కలిశారు.

## గుంతల మయంగ మాడుగులపల్లి, దాచారం,చెరువుపల్లి రహదారి

● ఇబ్బందులు పడుతున్న వాహనదారులు





**మాడుగులపల్లి సికే న్యూస్ అక్టోబర్ 18:**మాడుగులపల్లి మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్నటువంటి దాచారం,చెరువుపల్లి గ్రామాలకు వెళ్ళేటటువంటి గ్రామీణ రహదారి ఈ మధ్యకాలంలో కురిసినటువంటి వర్షాలకు రహదారి చాలా వరకు గుంతల మయంగా మారి రోడ్డు గుండా వెళ్లేటువంటి రెండు గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.ఈ రహదారిపై తరచూ రైతులు మరియు స్థానికులు ప్రతి చిన్న పని నిమ్మితమై మాడుగులపల్లి మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుండడంతో రాకపోకల సమయంలో రహదారిపై ఏర్పడిన గుంతల వల్ల కూసాలు కదిలిపోతున్నాయని ఒకానొక టైం లో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అంటున్నారు.ఈ సందర్భంగా రెండు గ్రామాల ప్రజలు మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించినటువంటి గ్రామీణ రహదారుల అభివృద్ధికై విడుదల చేసిన నిధులలో స్థానిక ఎమ్మెల్యే,మరియు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రహదారి అభివృద్ధి కొరకై ప్రత్యేక చొరవ తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు

## మణుగూరులో పలు ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై స్పందించాలి.

● మండల విద్యా శాఖ అధికారిణి స్వర్ణ జ్యోతికి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నె బాబురావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,**మణుగూరు పట్టణ ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల పై స్పందించాలని కోరుతూ శుక్రవారం మణుగూరు మండల విద్యాశాఖ అధికారిణి స్వర్ణ జ్యోతికి వినతి పత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నె బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు అనేక ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు చదువు కోవాలి అంటే తల్లిదండ్రులు చదువు కొనాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వాలు ప్రోత్సహించినా కూడా ప్రభుత్వ పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఇంకా విద్యాబోధన మెరుగు పడలేదని దీనికి అనేక కారణాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అనివార్యంగా ఆర్థిక వెసులుబాటు లేకపోయినా అప్పు చేసైనా తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించాలనే తపనతో ప్రైవేటు పాఠశాలల వైపు ఆసక్తి చూపుతున్నారని ముద్దొచ్చినప్పుడే సంకనెక్కాలి అన్న సామెతగా బేసిగ్గా ఈ పాయింట్ పైనే ప్రైవేటు పాఠశాలల యజమానులు విద్యను వ్యాపారంగా మార్చుకున్నారు. ఎక్కువ శాతం ప్రైవేట్ పాఠశాలలు మెరుగైన వైద్య అని కళలు క్రీడలని పిల్లల తల్లి దండ్రుల నుండి ముక్కు పిండి మరీ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. చివరికి నిబంధనల కు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు కొనుగోలుకు సంబంధించి పలానా షాపు లోనే కొనాలని అధిక రేట్లకు తాము టై అప్ అయిన బుక్ షాపుల లోనే కొనేలా ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇంకా అనేక ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గాలి వెలుతురు, మరుగుదొడ్లు ఇంకా మెరుగైన సౌకర్యాలు కూడా కొరవడ్డాయన్నారు. మండలం విద్యాశాఖ అధికారులు స్పందించాలని కోరారు.

# గ్రామంలో మరణాలు కేవలం యాధృచ్ఛికం మూఢనమ్మకాలకు లోనవ్వొద్దు





**వేములపల్లి సీకే న్యూస్ అక్టోబర్ 18 :**వేములపల్లి మండలం శెట్టిపాలెం మరియు ఇటిక్యాల గ్రామలలో గత కొంత కాలంగా జరిగినటువంటి మరణాలపై ప్రజలలో నెలకొన్న మూఢనమ్మకాల వలన గ్రామస్థులు అంతాకూడి గురువారం రోజు మొత్తమ గ్రామం ఖాళీ చేసి వెళ్లడడం గురించి శుక్రవారం డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ వి.సత్యనారాయణ రెడ్డి మరియు హెల్త్ టీం శెట్టిపాలెం గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులకు మరియు స్కూల్ విద్యార్థులకు ఆరోగ్య విషయాల గురించి అవగాహనా కలిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్య నారాయరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో గ్రామంలో జరిగిన మరణాలన్ని కేవలం యాద్రుచికంగా జరిగినవి మాత్రమే అని ఎటువంటి ప్రజలు ఎటువంటి మూఢనమ్మకాలను లోనుకాకూడదని చెప్పారు కేవలం కొంత మంది ఆక్సిడెంట్స్ జరుగటం కొంత మంది దీర్ఘకాల వ్యాధులైన క్యాన్సర్,గుండె జబ్బుల వలన చనినిపోవడం జరిగిందని చెప్పారు రక్త పోటు, మధుమేహం,క్యాన్సర్ గుండెకు సంభందించిన వ్యాధులను లేతదశలో గుర్తించి క్రమం తప్పకుండ చికిత్స తీసుకుంటూ జీవన శైలిలో మార్పులు చేసుకోడం ద్వారా నియంత్రించు కోవచ్చని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పబ్లిక్ హెల్త్ నర్స్ భాగ్య లక్ష్మి,సూపర్ వైసర్ శాంతమ్మ,ల్యాబ్ టెక్నీషియన్ అరుణ, ఏఎన్ఎం జయమ్మ,ఆశాలు ఝాన్సీ, నాగమ్మ,శైలజలు మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు తిరుపతి మరియు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## రామాలయం అభివృద్ధి జరగాలి.

● కానీ అభివృద్ధి పేరుతో పేదలకు అన్యాయం జరగవద్దు.
● బి ఆర్ ఎస్ నేత ఆకోజు సునీల్ కుమార్..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 18,**భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి కొరకు గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో టి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ భద్రాచలం రామాలయం అభివృద్ధి జరిగితే భద్రాచలం వాస్తవిలుగా బిఆర్ఎస్ పార్టీగా స్వాగతిస్తామని.. కానీ అభివృద్ధి పేరుతో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ బొమ్మలు అమ్ముకుంటూ బొమ్మల దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు చిరు వ్యాపారులకు అన్యాయం జరగకుండా ప్రజలందరికీ న్యాయం చేయాలని కోరారు..
అభివృద్ధి వల్ల నష్టపోతున్న చిరు వ్యాపారం లెక్క తీసుకొని వారికి ప్రత్యేకంగా ఒక కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి న్యాయం చేయాలని కోరారు.. అదే విధంగా నష్ట పోతున్నటువంటి నివాస ప్రజలకు నష్ట పరిహారం పాటు వారు కోరుకున్న దగ్గర ఇంటి స్థలం కేటాయించాలని కోరారు.. అనంతరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వివిధ కాలనీల సమస్యల పై గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రాహుల్ కి వినతి పత్రం అందించారు..
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉడతా రమేష్ గుంజా ఏడుకొండలు.బత్తుల నరసింహులు. నోముల రామిరెడ్డి. గోసుల శ్రీనివాస్ .అయినాల రామకృష్ణ .యువరాజ్ బాబు .లక్ష్మణ్ రెడ్డి. బాడిస నాగరాజు తెల్లం రాణి .పూజల లక్ష్మి. స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## స్థానిక వ్యాపారస్తులకు పునరావాసం కల్పించి భూసేకరణ చేపట్టాలి.

ఐటీడీఏ పీవో కి వినతి పత్రం అందించిన సిపిఎం బృందం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,** స్థానిక భద్రాచలం గ్రామపంచాయతీ నందు జరిగిన గ్రామసభలో భద్రాచలం పట్టణంలోని రామాలయం మాడవీధుల అభివృద్ధి కొరకు వారికి ఇచ్చే ప్యాకేజీ విషయంలో చర్చించడం కొరకు జరిగిన గ్రామసభ నందు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మరియు సిపిఎం పార్టీ నాయకులు పాల్గొని ఇప్పటికే తెలంగాణ పేరుతో విభజించిన భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని రామాలయం అభివృద్ధి జరిగితేనే భద్రాచలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆ పేరుతో అక్కడున్నటు వంటి వ్యాపారులు ,చిరు వ్యాపారులు ,పొట్ట కొట్ట వద్దని వారికి ప్రత్యామ్నాయం వ్యాపార సముదాయం ఏర్పాటు చేయాలని భూమి ఇచ్చి నష్టపోయిన గృహముదాయాల కి వ్యాపార సముదాయాలకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చి వారికి పక్కా గృహాలు నిర్మించాలని అదేవిధంగా పట్టణంలోని ఏఎంసీ కాలనీలో డ్రైనేజీ సమస్య పైన ,డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలని, స్థానికంగా అనేక కాలనీలో రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలని విద్యుత్ స్తంభాలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి రూపంలో ఐటీడీఏ పీవో భద్రాచలం గ్రామ పంచాయతీ ఇన్చార్జి గారికి దరఖాస్తులు ఇవ్వటం జరిగినది. ఈరోజు గోదావరి స్థానాలు రేవు వద్ద నలుగురు మునిగి పోతుండగా అక్కడే ఉన్న ఫోటోగ్రాఫర్ తను ప్రాణాలకు తెగించి లక్ష్మణ్ అనే వ్యక్తి వారిని కాపాడార ని దీనికి ప్రధాన కారణం అక్కడ స్విమ్మర్స్ లేకపోవడం సరైనటువంటి భద్రతా చర్యలు చేపట్టక పోవటం వలన అనేక సంఘటనలు ప్రమాదాలు జరిగి అనేకమంది యాత్రికులు చనిపోతున్నారని దీనిపై వెంటనే దేవస్థానం అధికారులు భద్రత చర్యలు చేపట్టి వెంటనే స్విన్నర్స్ ని, బోట్లను నియమించడానికి కృషి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బండారు శరత్ బాబు , సున్నం గంగా, రత్నం ,ఆది ,పో, గంగా ,సుధా, సీత, రాము, వాసు ,అనేకమంది స్థానిక ప్రజలు సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## రామాలయం అభివృద్ధి జరిగితేనే, భద్రాచల ప్రాంతం అభివృద్ధిలో ముందు అడుగు వేస్తుంది.




● భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,** ఇటీవల భద్రాచల రామాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధుల విడుదలకు సంబంధించి ఒక జీవోను జారీ చేయడం జరిగింది. ఆ నిధుల ద్వారా భద్రాచల రామాలయ అభివృద్ధి పనులను చేపట్టేందుకు భద్రాచల గ్రామ పంచాయతీలో పీసా గ్రామ సభను ఐటిడిఎ పిఓ అధ్యక్షతన నిర్వహించారు.
ఈ యొక్క పిసా గ్రామ సభలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ పాల్గొని మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అనేక మోసపూరిత హామీలతో భద్రాచలం రామాలయ దేవస్థానం మరియు ఈ ప్రాంతం ప్రజలు అభివృద్ధికి నోచుకోకుండా పదేళ్లు మోసపోయారని.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం వచ్చి భద్రాచల ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని చెప్పారు, ఆ మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భద్రాచల రామాలయ అభివృద్ధి కొరకు నిధులను విడుదల చేసిందని, అభివృద్ధి పనులకు గాను భూసేకరణ అవసర నిమిత్తం రామాలయ చుట్టుపక్కల ఇంటి స్థలాలను తీసుకోవలసి వచ్చిందని. రామాలయ అభివృద్ధి కొరకు ఇంటి స్థలాలను ఇస్తున్నటువంటి ప్రతి ఒక్కరికీ వారికి కావలసిన నష్టపరిహారం అందించి, తద్వారా వారి ఇష్టపూర్వక మేరకే భద్రాచల రామాలయ అభివృద్ధికి ఉపయోగించు కుంటారని.
ప్రభుత్వం వారిస్తున్న ప్యాకేజీ వారికి చాలదని ప్రజలు ఈరోజు జరుగుతున్నటువంటి పీసా గ్రామసభ ద్వారా ఇక్కడున్నటువంటి ఉన్నతాధికారుల దృష్టికి ప్రజలు వారికి కావలసిన నష్టపరిహారాన్ని, వసతులను తెలియజేస్తే అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటారనీ.
గత 30,40 ఏళ్లుగా అద్దె భవనాలలో రామాలయం ముందు వ్యాపారాలు నిర్వహిస్తున్నటువంటి వారికి కూడా అధికారులు గుడి పరిసర ప్రాంతాలలో ఒక స్థలాన్ని సేకరించి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసి వ్యాపారాలు నష్టపోయిన వారికి అద్దెకు ఇచ్చే విధంగా ఆలోచన చేయాలని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే విధంగా అధికారులు చొరవ చూపాలని పిసా గ్రామసభ వేదిక పై ఉన్న అధికారులను ఆయన కోరారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.

**60 కోట్ల రూపాయల ప్రతిపాదనలు అందజేత.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,** భద్రాచలం నియోజకవర్గంలో భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు ప్రధాన రహదారి వెడల్పు మరియు మరమ్మత్తులకు, ఇతర అభివృద్ధి పనుల గురించి రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు గౌ “ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని
వారి ఛాంబర్ లో గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిసారు.
ఈ సందర్భంగా నియోజకవర్గ పరిస్థితిని నెలకొన్న సమస్యలను పూర్తిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వివరించి అభివృద్ధికోసం నిధులు కేటాయించ వలసిందిగా వినతి పత్రంతో పాటుగా 60 కోట్ల రూపాయల ప్రతిపాదనలు అందించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషిచేసి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో నిధులు కేటాయిస్తామని తెలిపారు.



## సింగరేణి ప్రధాన కార్యాలయంలో సహపంక్తి భోజనాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,** దసరా పండుగ, దేవి శరన్నవరాత్రుల సంధర్భముగా సింగరేణి ప్రధాన కార్యాలయము నందు కొలువై ఉన్న దుర్గామాత గుడి నందు శుక్రవారం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిఎం(పర్సనల్) ఐ ఆర్ అండ్ పిఎం కవితా నాయుడు హాజరై అమ్మవారిని దర్శించుకొని, ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగులకు దగ్గర ఉండి భోజనాలను వడ్డించారు. ఈ సహపంక్తి బోజనాలలో కార్పొరేట్ పరిధి లోని అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, ఆలయ కమిటీ మెంబర్స్ బి.కోటి, మోహన్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు 50 వసంతాల మేఘ గర్జన మరియు పోరాట స్ఫూర్తి సభల పోస్టర్స్ ఆవిష్కరణ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) 50 వసంతాలు (సంవత్సరాలు) పూర్తి చేసుకున్న సందర్భంలో పి డి ఎస్ యు జాతీయ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో అక్టోబర్ 21 న మేఘ గర్జన సభను, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో ఆర్ట్స్ కళాశాల నందు అక్టోబర్ 25 న పోరాట స్ఫూర్తి సభను నిర్వహిస్తున్నట్లు ఈ సభలను విజయవంతం కై శుక్రవారం కొత్తగూడెంలో డిగ్రీ కళాశాల నందు పోస్టర్స్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు కె సింధు మాట్లాడుతూ పి డి ఎస్ యు తన మొదటి మహా సభను 1974 అక్టోబర్ 12, 13 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించు కున్నదని 2024 అక్టోబర్ 12,13 తేదీలతో పి డి ఎస్ యు ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 50 సంవత్సరాల తన ప్రయాణంలో శాస్త్రీయ విద్యా సాధనకై, సమ సమాజ స్థాపన లక్ష్యంగా పోరాటాలను నిర్వహిస్తూ, విద్యా రంగంలో మౌలిక వసతుల కై పోరాటాలు నిర్వహిస్తూ తాత్కాలిక సమస్యలపై ఎన్నో విజయాలను సాధించిందని, ముఖ్యంగా




విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీ కరణ, కాషాయ కరణను వ్యతిరేకిస్తూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని ఈ తరుణంలో అనేక ఆటు - పోట్ల ను నిర్బంధాల ను ఎదుర్కొన్నదని నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల పక్షాన నిలుస్తూ నిస్వార్థంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందని ఈ తరుణంలోనే 50 వసంతాల ను పూర్తి చేసుకున్న విప్లవ విద్యార్థి సంఘం ఉస్మానియా యూనివర్సిటీలో అక్టోబర్ 21న మేఘ గర్జన సభ, వరంగల్ ఆర్ట్స్ కళాశాలలో అక్టోబర్ 25న పోరాట స్ఫూర్తి సభలను నిర్వహిస్తుందని ఈ సభలను పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నట్లు వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డి.అరుణ్ తరుణ్, డీ వినయ్, గౌతమి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్, త్రివేణిలను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు..



**తల్లాడ అక్టోబర్ 18 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ నాయకులు పిల్లలమర్రి రామారావు, నరసమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ తో త్రివేణిల వివాహం గురువారం నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి దీవించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుగ్గిదేవర వెంకటలాల్, నాయకులు మారెళ్ళ దేవేంద్రరావు, మాజీ వార్డు మెంబర్ గొడ్ల వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి లక్ష విరాళం ఆదేపాఠశాల ఉపాధ్యాయురాలు



**అక్టోబర్ 18 (సీ కే న్యూస్) చేగుంట**
చేగుంట మండలంలోని ప్రాథమిక పాఠశాల వడియారంలో "మన ఊరు మన బడి" పథకంలో భాగంగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయుటకు పాఠశాల ఉపాధ్యాయురాలు వసంత టీచర్, తన కుటుంబ సభ్యుల సహకారంతో ఒక లక్ష రూపాయలను ప్రకటించారు. టాయిలెట్స్ లేక బాల బాలికలకు ఇబ్బందులు ఉన్నందున వాటి పనులను పూర్తి చేయుటకు తక్షణ సహాయంగా రూ.25000 చెక్కు ఇవ్వడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న వసంత టీచర్ గారిని ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు ఉపాధ్యాయ సిబ్బంది ప్రియదర్శిని, సంతోషిమాత, అమరేశ్వరి, అమ్మదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మరియు స్థానిక మాజీ వార్డు సభ్యులు బండారి నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

## పిడుగుపాటుకు పాడి గేదె మృతి



**మాడుగుల పల్లి సీకే న్యూస్ అక్టోబర్ 18:** మాడుగుల పల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ముండ్లపాడుకు చెందిన పందిరి రామలింగయ్యకు సంబంధించిన పాడి గేదె శుక్రవారం కురిసిన వర్షానికి భారీ ఎత్తున ఉరుములు మెరుపులతో పిడుగు పడడంతో గేద చనిపోవడం జరిగింది

## జీవో నెం 29 ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి.

- రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి.
- సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 18,**సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా గ్రంథాలయం ఎదురుగా జీవో నెంబర్ 29 రద్దు పరచాలని రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు జీవో నెంబర్ 29 వల్ల గ్రూప్ వన్ అభ్యర్థులకు విద్యార్థులకు ఎస్సీ ఎస్టీ బీసీ కులాల వారికి అన్యాయం జరుగుతా ఉందని అన్నారు ఈ రాష్ట్రంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారానే ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు గ్రూప్ వన్ పరీక్షలు ఈనెల 21వ తేదీ నుంచి నిర్వహించడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 29 తీసుకువచ్చి ఈ రాష్ట్రంలో అగ్రవర్ణాలకు పట్టం కట్టాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని అన్నారు ఈ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ గ్రూప్ వన్ అభ్యర్థులు హైకోర్టులో దాదాపుగా 20 కేసుల వరకు వేసి ఉన్నారు కానీ వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా హడావిడిగా ఈ గ్రూపు వన్ పరీక్షలను ఎలాగైనా నిర్వహించాలని పట్టుదలతో ముందుకు వెళ్లడం చాలా సిగ్గుచేటు ఒకవైపు అభ్యర్థులు హైకోర్టులో వేసిన కేసులు క్లియర్ అయిన తర్వాతనే గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించాలని ధర్నాలు రాస్తారోకోలు చేస్తా ఉంటే మరోవైపు ఈ రాష్ట్ర ప్రభుత్వం తన పంతాన్ని నెగ్గించుకోవడం కోసం అభ్యర్థులను బలి చేస్తా ఉన్నదని అన్నారు అగ్రవర్ణాలకు ఈ రాష్ట్రంలో ఆరు శాతం ఉన్నవారికి 10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు తరతరాలుగా దోపిడీకి గురైన కులాలకు సామాజి కంగా వివక్షతకు గురి అయిన కులాలకు విద్యాపరంగా సామాజికంగా వెనుకబడిన




కులాలకు రాజ్యాంగ నిర్మాత లు సామాజిక కోణంలో సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఏర్పాటు చేసింది రిజర్వేషన్ ఇవాళ ఎస్సీ ఎస్టీ బీసీలకు దక్కకుండా చేస్తున్నారు. ఈ ఈ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ఉపయోగించుకొని నేటి వరకు ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో వారందరినీ ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లను వెరిఫై చేయాలి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈ డబ్ల్యూ ఎస్ టిక్కెట్లు జారీ చేశారా లేదా అని నిగ్గు తేల్చాలి అక్రమంగా సర్టిఫికెట్ పొందిన వారికి ఉద్యోగం నుంచి తొలగించి క్రిమినల్ చర్యలు చేపట్టాలి ఆ సర్టిఫికెట్ జారీ చేసిన వారిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నేటి వరకు వారు పొందిన జీత భత్యాలను రికవరీ చేయాలి ఆయా స్థానాలలో ఉద్యోగాలు కోల్పోయిన ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి ఎస్సీ ఎస్టీ బీసీ బిడ్డలకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలంటే ఒకటి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలి. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ అమలు నిలిపివేసి పాత విధానాన్ని కొనసాగిస్తూ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ పవన్ రమేష్ నాయక్ పవన్ నాయక్ దేవేందర్ నాయక్ సురేష్ నాయక్ బాలు నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఐద్వా రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయండి.

- ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీత లక్ష్మి పిలుపునిచ్చారు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఈ నెల 21, 22, 23,తేదీల లో కొత్తగూడెం లో ఐద్వా 4 వ రాష్ట్ర మహాసభ జరుగుతుంది.21 వ తేదీన ఐద్వా రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని భద్రాచలం ఐద్వా పట్టణ కమిటీ సమావేశంలో పట్టణ అధ్యక్షురాలు సున్నం గంగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి.సీత లక్ష్మి మాట్లాడుతూ భద్రాచలంలో అన్ని వార్డులో పోస్టల్ అతికించి ,జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి, ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు.భద్రాచలం నుంచి 500 మహిళలను బహిరంగ సభకు అన్ని ఏరియాల నుంచి సమీకరించాలని




అలానే కొత్తగూడెం పట్టణం లో జరిగే ఐద్వా రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా నాయకులు నాదెళ్ల లీలావతి,జి జీవన జ్యోతి, ఏ సక్కుబాయి, జి రాధా,మచ్చ రమ, వై పూర్ణిమ,ఎం సుబ్బ లక్ష్మీ,ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను వెంటనే మంజూరు చేయాలి: పోలేపాక యాదయ్య



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 18.**వలిగొండ మండలంలోని దుప్పల్లి గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ సమావేశం గురువారం రోజున మెట్టు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నది ఎన్నికల హామీలను అమలు చేయాలని అన్నారు ఇందిరమ్మ కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు గ్రామాలలో స్థానిక సమస్యలు చాలా ఉన్నాయి వాటిని వెంటనే గ్రామ స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలను సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరారు అనేక గ్రామాలకు లింక్ రోడ్లను వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, శాఖ కార్యదర్శి నరిగ యాదయ్య, బాలగోని సత్యనారాయణ, కట్ల యాదగిరి, మారోజు నరసిమాచారి, నోముల నరసయ్య, తాతయ్య, సుధాకర్, రాము, రాజు, సామెల్, పవన్, పృధ్విరాజ్, చంద్రయ్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## కష్టమర్లకు నాణ్యమైన పెట్రోల్ ను అందించాలి.

- రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల
- పాల్వంచలో శుభ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,**కష్టమర్లకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ను అందించాలని డి సీ ఎమ్ ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కుంటినాగుల గూడెం లో ఏర్పాటు చేసిన శుభ ఫిల్లింగ్ స్టేషన్ ను శుక్రవారం కొత్వాల ప్రారంభించారు. శుభ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు ముప్పాళ్ళ పద్మ, జాస్తి ధనలక్ష్మి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభ పూజలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి సామాన్యుడికి కూడా వాహనం నిత్యా వసరమైన పరిస్థితులలో క్వాలిటీ, క్వాంటిటీ ముడి సరుకును అందించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో బి జె పీ నాయకులు రంగా కిరణ్, పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, కందుకూరి రాము, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, పులి సత్య నారాయణ, పిట్టల రాము, మాలోత్ కోఠి నాయక్, శాంతి వర్ధన్, అజిత్, సామా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ, అక్టోబర్ 18లిసీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన పిల్లలమర్రి రామారావు నరసమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ తో త్రివేణి ల వివాహం గురువారం జరిగింది. శుక్రవారం గ్రామంలో రిసెప్షన్ వేడుక కు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారుగూడెం మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు దావీదు, కాటయ్య, కొత్తపల్లి వెంకటరత్నం, రాకేష్, అన్నమయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు

## తల్లాడ మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడతా..

- బహుజన సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు బాలకృష్ణ..
- రంగంబంజరలో దుప్పట్లు పంపిణీ..



**తల్లాడ అక్టోబర్ 18 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడతానని బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని రంగంబంజర గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు దుస్తుల పంపిణీతో పాటు అనారోగ్య బారిన పడ్డ పేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. రానున్న రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల పేద కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మానవతా దృక్పథంతో పేదలకు ఆదుకుంటున్న బాలకృష్ణకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మఠం అధ్యక్షులు కొమ్మూరి దర్గయ్య, ధర్మసోత్ దశరథ్ నాయక్, దేవరపల్లి శ్రీనివాసరావు, బొగ్గుల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఐ

## గుండెపోటుతో భుక్య నరసింహారావురా మృతి

**తల్లాడ అక్టోబర్ 18 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో భూక్య నరసరావు(48) అనే రైతు గుండెపోటుతో మృతి. భుక్య నరసింహారావు ఇంట్లో ఒకసారిగా కుప్పకూలిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ఆస్పత్రికి తరలించగా నరసింహారావు అప్పటికే మరణించాడు. నరసింహారావు మరణ వార్తతో రామచంద్రపురం గ్రామంలో విషాదచ్ఛాయనంలో అలముకున్నాయి మృతుడు నరసింహారావుకు భార్యతో పాటు కుమారుడు కూతురు ఉన్నారు

# యువత స్వయం శక్తితో ఎదగాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొంతం భాస్కర్ రెడ్డి
- నూతనంగా ఏర్పాటుచేసిన టీ హౌస్ ను ప్రారంభించిన కొంతం భాస్కర్ రెడ్డి





**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) అక్టోబర్18:**చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు రాచకొండ భార్గవ్ ధర్మోజి గూడెం స్టేట్ వద్ద బస్టాప్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన టీ హౌస్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొంతం భాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని టీ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొంతం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ నరసింహ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐత రాజు లింగస్వామి, ఊదరి లింగయ్య,దాసరి గణేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాకోజీ సతీష్, జంగం సందీప్, ఊదరి రవి, సుర్కంటి సునీల్ రెడ్డి,రాచకొండ గోపాల్ ,ఐతరాజు శ్రీకాంత్,ఐతరాజు శివ, ఏశగోని ఊశయ్య, చెన్నోజు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల చలో పాదయాత్రకు తరలి రండి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,**ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం ఈనెల 25న జాతీయ మాల మహానాడు ఆధ్వర్యం లో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో జరగనున్న మాలల పాదయాత్రకు వేలాదిగా మాలలు తరలి రావాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ అశోద భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల మహా పాదయాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు మల్ల సుందర్రావు అధ్యక్షతన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అశోద భాస్కర్ ముందుగా అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి జాతీయ మాల మహానాడు నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాలల మహా పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాలల అభ్యున్నతి కోసం దళితుల ఐక్యత కోసం, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల భవిష్యత్తు రక్షణే ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ వేలాది కిలోమీటర్ల పాదయాత్రకు నడుం బిగించడం హర్షనీయమని అన్నారు. పాదయాత్రకు ఈనెల 25న జరిగే పాదయాత్రకు జిల్లా నలుమూల నుండి వేలాదిగా మాలలు తరలివచ్చి సంఘీభావం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి తోటమల్ల రమణమూర్తి, పాదయాత్ర కమిటీ బాధ్యులు జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, జిల్లా మహిళా నాయకురాలు బోడ దివ్య, మేకల శేషమ్మ, పాల్వంచ పట్టణ అధ్యక్షులు దారా చిరంజీవి, జిల్లా అధ్యక్షులు పూల రవీందర్, మాల మహానాడు సీనియర్ నాయకులు చింతిరాల రవికుమార్, అల్లాడి పౌల్ రాజ్, బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి భూపల్లి నరసింహారావు, పండగ రాములు, తుమ్మల కిరణ్, సరిల్ల నరేష్, బొజ్జ వెంకటేశ్వర్లు, కుమ్మర్ పల్లి నాగరాజు, చిలకపత్తిన సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# అత్త మామ ఇంటి ముందు

# తనకు న్యాయం చేయాలంటూ కోడలు నిరసన

**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం :** షేక్ జరీనా %ఔ/ూ% షరీఫ్ (లేటు) ఇంటి నెంబర్ 3-7-182/21/2/సి. సుందరయ్య నగర్ ఓల్డ్ యఫ్.సి.గోదామ్స్ ఖమ్మం . నా తల్లిదండ్రుల గ్రామం పండ్రేగుపల్లి ముదిగొండ మండలం . 05-01-2020న షేక్.షరీఫ్ తో పెళ్లయిందని నాకు ఒక కుమార్తె పాపకి 4 సం.లు. నా భర్త వైరల్ ఫీవర్తో ది. 25-08-2002 న మరణించాడు . నా భర్త మరణించిన తరువాత ఆరు నెలల వరకు నన్ను మంచిగానే చూసుకున్నారు . నా తల్లిదండ్రుల వద్దకు వస్తూపోతున్నాను . ఆ తరువాత నుండి నన్ను వేదించటం మొదలుపెట్టారు . అదేమిటని అడిగితే నీకు ఈ ఇంటిలో హక్కులేదు , నీకు మాకు ఎటువంటి సంబంధం లేదని నా పుట్టింటివారు ఇచ్చిన 10 లక్షల నగదు , 10 తులాల బంగారం , వెండి ఆభరణములు , నా ఇంటి సామానులు అన్ని వారి వద్దనే వుంచుకుని ఇంటిలో నుండి గెంటి వేశారు . అట్టి విషయాన్ని పెద్ద మనుషుల ముందు పెట్టగా మాకు ఆ పిల్లకు సంబంధం లేదని వారు ఇచ్చినవన్నీ తిరిగిస్తానని మా దగ్గర మాత్రం ఉండొద్దని పుట్టింటికి పంపించారని పేర్కొన్నది . సిపి ఆఫీసులో , త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ , మహిళా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు మా అత్త , మామను మరిదిని పిలిచి అడగగా మాకొద్దు వారు ఇచ్చినవన్నీ రెండు నెలల్లో ఇస్తానని ఒప్పుకున్నాడు . రెండు నెలలు అయిన తరువాత సి.ఐ.ని సంప్రదించగా సి.ఐ. నా మామ షేక్. సైదా ని పిలిపించగా అడిగితే నా వద్ద ఏమీ లేవని , ఏమీ చేసుకుంటారో చేసుసకుని వెళ్ళిపోయాడు . ఇలా పలుమార్లు అహంకార ద్వారన తో పోతూ నన్ను నా కుటుంబాన్ని అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు . అందుకే ఇంటి ముందు ధర్నా చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు . నాకు నా పిల్లకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతూనే ఉంటానని అన్నారు . కావున నా యందు దయవుంచి నా మామ షేక్. సైదా , నా అత్త షేక్. సఫియాబేగం , నా మరిది షేక్. రంజాన్ పాషా లపై చర్య తీసుకొని నాకు న్యాయం చేయాలని ప్రార్థించింది .

# మునగ సాగు తో ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,**జిల్లాలోని నర్సరీలు, మొరింగా ప్లాంటేషన్, అజోల్ల పెంపకం, కెనాల్ బండ్ ప్లాంటేషన్,చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ ది వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన లతో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీ వోలు, ఏపీవోలు, ఏపిఎంలు మరియు ఈసీఎస్ లతో ఐ డి ఓ సి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మన జిల్లాలో లోని రైతులు వరి, పత్తి మరియు మొక్కజొన్న పంటలు పండించడానికి ఆరుగాలం శ్రమించి సాగు చేస్తే ఎకరానికి 20,000/- నుండి 30,000/- వరకు మాత్రమే లభిస్తుందన్నారు. రైతుకు అధిక లాభం పొందేలా మనం ఉపాధి హామీ పథకం ద్వారా చేయవచ్చని తెలిపారు. మునగ సాగు ఎందుకు చేయాలో రైతులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఎండాకాలంలో పొలాలు ఖాళీగా ఉంటాయని ఇప్పుడు వచ్చిన పంట డబ్బులు నుంచి కేవలం 10,000/- రూపాయలు పెట్టుబడి ద్వారా అంటే 2,000/- రూపాయలు విత్తనాలు, 2,000/- రూపాయలు ప్లాస్టిక్ బ్యాగులకు ఇంకా మట్టి ఎరువులకు తదితర ఖర్చులకు ఈ పెట్టు బడే డబ్బులు కూడా రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా మొక్క పెట్టుబడి కింద ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎండాకాలంలో రైతులు పొలంలో ఖాళీగా ఉంచకుండా మునగ సాగు చేయాలని, దాని ద్వారా అధిక ఆదాయం పొందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మునగ సాగు లో మునగ ఆకు పొడికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, ప్రస్తుతం మార్కెట్లో మునగాకు పొడి ధర కేజీ వెయ్యి రూపాయలు గా ఉందని చెప్పారు. అదే విధంగా ఒకవేళ కాయలు పెద్దవిగా అయ్యి ఎండి పోయినప్పటికీ, ఆ గింజ ద్వారా వచ్చే నూనెకు మార్కెట్లో అధిక డిమాండ్ ఉందని ప్రస్తుతం మార్కెట్లో లీటర్ మునగ నూనె ధర 3,000/- గా ఉందని, ఏ విధంగా చూసినప్పటికీ మునగ సాగు లాభ దాయకమని అన్నారు. కేవలం 10,000/- రూపాయల పెట్టుబడితో 90 వేల నికర ఆదాయం, మళ్లీ పెట్టుబడి 10,000/- ఉపాధి హామీ పథకం కింద తిరిగి వస్తుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

దీనిలో భాగంగా మొదటి విడతలో జిల్లాలో పదివేల ఎకరాలు మునగ సాగు జనవరిలో చేపట్టే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారుల ను ఆదేశించారు. అక్టోబర్ నెలాఖరు కల్లా మొదటి విడత సాగులో కు రైతులకు సంబంధించిన వివరాలు, రైతు పేరు, చిరునామా, రైతుకు ఎన్ని ఎకరాలు ఉంది, మునగ సాగుకు అంగీకరించారు, నీటి లభ్యత, బోరు ఉందా లేదా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. తదుపరి రైతుకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు వివరాలు ఒకవేళ రైతుకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు లేనట్లయితే కార్డ్ ఇప్పించాలి అని తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న పత్తి వరి ఆయిల్ ఫామ్ సాగు లో కేవలం మూడు శాతం మునగ సాగు చేసే లా చర్యలు చేపట్టాలని అదికాలను ఆదేశించారు. గుండాల ఇల్లందులో మొక్కజొన్న,పత్తి మొత్తం 32 వేల ఎకరాల్లో సాగు జరుగుతుంది అని దీనిలో 1400 ఎకరాల్లో మునగ సాగు చేసేలా రైతుల కు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు మునగ సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. మునగ సాగు ఎలా చేయాలి, ఏం ఎరువులు వాడాలి దానిలో వచ్చే లాభాలు గురించి రైతులకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలు అందజేస్తామని తెలిపారు.మునగ సాగు చేసే ప్రతి రైతు గట్టు పైన వెదురు మొక్కలు పెంపకం చేపట్టాలన్నారు.మూడు సంవత్సరాల కంటే తక్కువ ఉన్న ఆయిల్ ఫామ్ తోటల్లో అంతర పంటగా మునగ సాగు తప్పనిసరి అని అన్నారు.

జిల్లాలో ఇరిగేషన్ శాఖ పరిధిలో చాలా ఎకరాల ఖాళీ ప్రదేశాలు ఉన్నాయని, ఆ ప్రదేశాలను వెదురు మొక్కలతో నింపాలని ఆదేశించారు. జిల్లాలోని కాలువలకు ఇరువైపులా జామాయిల్, వెదురు, సుబాబులు మొక్కలు నాటాలని ఆదేశించారు.

అదేవిధంగా జిల్లాలో పుట్టగొడుగుల పెంపకం, చేపల పెంపకం అధిక సంఖ్యలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అజోల్ల సాగు నీటి లభ్యత పై ఆధారపడి ఉంటుందని, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, నీటి లభ్యత ఉంటే అజోల్ల సాగు చేపట్టాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, అదనపు డిఆర్డిఓ ఎన్ రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఇండస్ట్రీస్ మేనేజర్ పృథ్వి, శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కై ఓటు తప్పని సరిగా నమోదు చేసుకోండి.



- TPUS పూర్వ ఉపాధ్యక్షులు బందారపు లింగస్వామిలి
- ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కై ఓటు తప్పని సరిగా నమోదు చేసుకోండి-%ూఖూ% పూర్వ ఉపాధ్యక్షులు బందారపు లింగస్వామి

**సీకే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 18.**ఉమ్మడి వరంగల్ -ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కొరకు యాదాద్రి-భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో లెక్చరర్లు, ఉపాధ్యాయులను తమ ఓట్ల ను నమోదు చేసుకోని జాతీయ వాదులకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. ఉద్యోగుల మరియు ఉపాధ్యాయుల హామీల అమలు లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు అధ్యాపకులు, ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని %ుూఖూ,ూఖూ% రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు బందారపు లింగస్వామి గౌడ్ కోరారు. ఓటు నమోదు దరఖాస్తు ఫారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో %దీజీ% ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ప్రముఖ్ దంతూరి సత్తయ్య, మండల ప్రముఖ్ తొర్పునూరి కృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ %ణ% లక్ష్మి కాంత్ కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, %వీజుూ% సుంకోజు భాస్కర్, %దీజీ% మాజీ మండల అధ్యక్షులు శీలోజు శ్రీరాములు, మైసోళ్ల రామనర్సు, లెక్చరర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ -ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కొరకు యాదాద్రి-భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో లెక్చరర్లు, ఉపాధ్యాయులను తమ ఓట్ల ను నమోదు చేసుకోని జాతీయ వాదులకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. ఉద్యోగుల మరియు ఉపాధ్యాయుల హామీల అమలు లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యలు పరిష్కరించేందుకు అధ్యాపకులు, ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని %ుూఖూ,ూఖూ% రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు బందారపు లింగస్వామి గౌడ్ కోరారు. ఓటు నమోదు దరఖాస్తు ఫారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో %దీజీ% ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ప్రముఖ్ దంతూరి సత్తయ్య, మండల ప్రముఖ్ తొర్పునూరి కృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ %ణ% లక్ష్మి కాంత్ కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, %వీజుూ% సుంకోజు భాస్కర్, %దీజీ% మాజీ మండల అధ్యక్షులు శీలోజు శ్రీరాములు, మైసోళ్ల రామనర్సు, లెక్చరర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 27,28 న పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను జయప్రదం చేయండి

- రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ కర పత్రిక ఆవిష్కరణ.
- ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్. 18.**అక్టోబర్ 27,28 న పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనిలో జరిగే రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ వర్క్ షాప్ కరపత్రికను విడుదల చేశారు.

వలిగొండ మండల కేంద్రంలో అదేవిధంగా దుప్పల్లి గ్రామంలో ఏఐవైఎఫ్ కరపత్రం ఆవిష్కరించి ఈ సందర్భంగా ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ భారతదేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రధానంగా దేశంలో నిరుద్యోగ సమస్య అధికమయిందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాలయాపన చేయడం మూలంగానే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదని వారు విమర్శించారు. ఉపాధి ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేవని వారు అన్నారు. పాలకులు ఎంతసేపటికీ ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారీ వ్యవస్థలపైనే ఆధారపడటం ద్వారా దేశ ఆర్థిక సమతుల్యత సాధ్యం కాదని వారు అన్నారు. ఈ చర్యల మూలంగా దేశంలో గత 10సంవత్సరాలుగా వందలాది ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడ్డాయని, దేశంలో రోజురోజుకూ నిరుద్యోగ సైన్యం పెరుగుతోందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1400 ఇంటర్ కళాశాలల్లో 9 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 944 డిగ్రీ కళాశాలలో 6 లక్షల మంది విద్యార్థులు, 262 ఇంజనీరింగ్ కళాశాలలో ఒక లక్ష ఇరవై వేల మంది విద్యార్థులు, 200 పీజీ కళాశాలలో 20 వేల మంది విద్యార్థులు ఉన్నారని వీరిలో ప్రధానంగా ఉపకార వేతనాల మీదే ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు అని అన్నారు ఉన్నత విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులకు న్యాయం చేయాలని 7700 కోట్ల కు పైగా బకాయిలు చెల్లించాలి డిమాండ్ చేశారు. వన్ టైం సెటిల్మెంట్ అంటూ ప్రైవేట్ కళాశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తున్నదని విమర్శించారు ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఎండి షాబుద్దీన్ మేడి దేవేందర్, మారోజు నరసింహ చారి, మెట్టు లక్ష్మీనారాయణ, కన్నబోయిన పృథ్వి, ఎల్లంకి చంద్రశేఖర్,వీరస్వామి,ఐలేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏటీసీ ప్రవేశాలు త్వరితగతిన పూర్తి చేయాలి..

... జాయింట్ డైరెక్టర్ ఎస్ వి కే. నగేష్.

**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం అక్టోబర్ 18,**మణుగూరు ప్రభుత్వ ఐటీఐ లో ఏర్పాటుచేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లో ప్రవేశాలను త్వరితగతిన పూర్తిచేయాలని తెలంగాణ ప్రభుత్వ ఉపాధి, శిక్షణ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్ వి కే నగేష్ ఆదేశించారు. శుక్రవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ని సందర్శించిన ఆయన ఏటీసీ ప్రవేశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏటీసీలోని 6 కోర్సుల్లో ఇప్పటివరకు జరిగిన ప్రవేశ వివరాలను తెలుసుకున్నారు. మిగిలిన వాటిని కూడా సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలన్నారు. ఏటీసీ భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు కల్పించబడుతాయన్నారు. ఇటువంటి కోర్సులను యువత సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఐటిఐ యాజమాన్యాలు కూడా ఈ ప్రవేశాల కోసం సహకరించాలన్నారు. స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా కోర్సుల గురించి చెప్పి ప్రవేశాలు పొందేలా చూడాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఏటీసీలను స్థానిక యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, టి ఓ జి రవి, సూపరింటెండెంట్ టిఎన్ జ్యోతి రాణి, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ ఇఫ్తార్, ఏటీవోలు ఎం శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, నరసయ్య, వేణుగోపాల్ నాయుడు, మరియు ప్రైవేట్ ఐటిఐ యాజమాన్యాలు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ నిట్టా సుదర్శన్ పై హత్యాయత్నం

- రాత్రి సమయంలో కాపుకాసి మారణాయుధాలతో దాడికి దిగిన దుండగులు
- రక్తపు మడుగులో జర్నలిస్ట్ సుదర్శన్
- విషమంగా జర్నలిస్ట్ సుదర్శన్ ఆరోగ్య పరిస్థితి
- ఖమ్మంలోని ఓప్రైవేటు ఆసుపత్రికి సుదర్శన్ తరలింపు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,**ఇల్లెందులో మారణఆయుధాలతో విలేకరి పై దాడి చేసిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కొంతమంది దుండగులు ఎన్. సుదర్శన్ అనే విలేకరిపై మారణయుధాలతో దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... దుండగులు చేసిన దాడిలో సుదర్శన్ కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. అయితే సుదర్శన్ పై దాడి పాత కక్షల నేపథ్యంలోనే జరిగి ఉంటుందని పలువురు పాత్రికేయులు అభిప్రాయపడుతున్నారు. ఈ దాడికి సంబంధించి ఇల్లందు జర్నలిస్టులతో పాటు జర్నలిస్టు సంఘాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజకీయ కక్షల నేపథ్యంలోను ఈ దాడి జరిగి ఉంటుందన్న అనుమానాలు సైతం పాత్రికేయులు, కుటుంబీకులు, ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనూ సుదర్శన్ కు పలు తగాదాలు ఉన్నట్లు ఆ కోణంలోనూ దాడి జరిగి ఉండొచ్చు అన్న అభిప్రాయాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. విలేఖరి పై దాడిని పోలీసులు సీరియస్ గా తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పిల్లల జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చేలా పని చేయాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ విద్యా వ్యవస్థ పూర్వ వైభవం సాధించాలి
- విద్యతోనే సమాజంలో అసమానతలు తగ్గుతాయి
- విద్యార్థుల జీవితాలు బాగు చేయడంలోనే మన విజయం ఉంటుంది
- జిల్లాలో డిఎస్సి-2024 ద్వారా నియమించబడిన ఉపాధ్యాయులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -18:** జిల్లాలో డిఎస్సి-2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల జీవితాలలో స్పష్టమైన మార్పు సాధించే దిశగా తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో డిఎస్సి-2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కొన్ని శతాబ్దాల క్రితం విద్య కొన్ని వర్గాల వారికి మాత్రమే పరిమితంగా ఉండేదని, తరువాత బ్రిటిష్ కాలంలో వారికి అవసరమైన రకంగా మన విద్యా వ్యవస్థను మార్చడం జరిగిందని అన్నారు.

స్వాతంత్ర్యం తరువాత ప్రతి పౌరుడుకి విద్య అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక విద్యపై దృష్టి సారించిందని అన్నారు. ఆ కాలంలో ప్రైవేటు విద్యకు ఆస్కారం లేదని, గ్రామాలలో ఉపాధ్యాయుడు అంటే దేవుడితో సమానంగా చూశారని, ఏ సమస్య ఉన్నా ఉపాధ్యాయులు పరిష్కరించేందుకు ప్రయత్నించారని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు అంటే ఆలయాలతో సమానమని, మన అమ్మ, నాన్న అదే పాఠశాలలో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. సగటు మనిషి జీవితాన్ని అమ్మా, నాన్నల కంటే అధికంగా ప్రభావం చేసే అవకాశం ఉపాధ్యాయుడికి దొరుకుతుందని అన్నారు.

విద్యలో ప్రైవేటీకరణ రావడంతో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత తగ్గుతూ వస్తుందని, దీనికి ముఖ్య కారణం మనం సాధించిన ఫలితాలను ప్రచారం చేసుకోకపోవడం, ప్రభుత్వ పాఠశాలలపై జరిగిన తప్పుడు ప్రచారాలు మాత్రమేనని అన్నారు.

మన దేశంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందే దిశగా ప్రయాణం జరుగుతుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజానికి దీపం లాంటివారని, అసమానతలను తొలగించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. డీఎస్సీ పరీక్షలలో విజయం సాధించి మంచి నాణ్యత కలిగిన ఉపాధ్యాయులు నేడు ఎంపిక కావడం జరిగిందని, ఇది ఉపాధ్యాయులకు మొదటి అడుగు మాత్రమేనని కలెక్టర్ తెలిపారు.

ఉపాధ్యాయులు తమ కెరీర్ లో పిల్లల కోసం పని చేస్తున్నామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో రాబోయే 10 సంవత్సరాలు గడిపిన తర్వాత, వారిలో ఎంత మందిని ప్రయోజకులు చేశారు, ఎంత మంది విద్యార్థులు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగు చేశారు, ఎంత మంది విద్యార్థులను దేశం గర్వించ దగ్గ పౌరులుగా తీర్చిదిద్దారు అనే దానిపైనే ఉపాధ్యాయుని విజయం దాగి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిలో కసి పెంచి జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు పెద్ద, పెద్ద ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ పద్ధతిలో అవసరమైన మేర మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మనం వెళ్లే పాఠశాలలో ఆశించిన స్థాయిలో మౌలిక వసతులు, పిల్లలు, తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోయినా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.

రానున్న 30 సంవత్సరాల జీవితంలో భవనాలు కట్టడం, పెద్ద, పెద్ద వాహనాలు కొనడం, పదోన్నతులు సాధించడం విజయాలు కావని, మనం ఎంత మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ తెలిపారు. అమ్మాయి చదివితే తరతరాలుగా కుటుంబాలు బాగుపడతాయని, బాలికలను చదివిస్తే సమాజంలోనే మార్పు వస్తుందని ఈ అంశాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు.

అమెరికా, కెనడా వంటి దేశాలు సైతం వైఫల్యం పొందిన చంద్రయాన్ ప్రాజెక్టులను ఇస్రో సైంటిస్టులు విజయవంతం చేశారని, అటువంటి సైంటిస్టులు అధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని అన్నారు. చంద్రయాన్ లో పని చేసిన శాస్త్రవేత్తల ఎదుగుదలకు కారణం ప్రభుత్వ ఉపాధ్యాయుడేనని, ఇది మీరంతా గుర్తుంచుకోవాలని అన్నారు.

మన జిల్లాలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టామని అన్నారు. విద్యార్థుల సామర్థ్యం ముందుగా పరీక్షించి దానినీ పెంచేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఉపాధ్యాయులు వర్క్ లైఫ్ బ్యాలెన్స్ చేయాలని, అర్హత ఉన్న సెలవులను పూర్తిగా వినియోగించుకోవచ్చని, అంతకు మించి సెలవులు పెట్టవద్దని అన్నారు. ప్రతి పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులు అలవర్చు కోవాలని అన్నారు.

విధుల నిర్వహణలో ఉపాధ్యాయులకు అనేక రకాల ఒత్తిడులు రావచ్చని, పిల్లల కోసం మనం ఉద్యోగం చేస్తున్నామని అంశాన్ని ఎప్పుడూ మర్చిపోవద్దని, వారి జీవితంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని, చిన్న చిన్న నిరుత్సాహాలకు కృంగిపోవద్దని అన్నారు. రాబోయే సమాజానికి గట్టి పునాది వేసే బృహత్తర బాధ్యత మీపై ఉందని ఇది ఎప్పటికీ మరువవద్దని అన్నారు.

తన చిన్నతనంలో 7వ తరగతి వరకు బ్యాక్ బెంచ్ స్టూడెంట్ గా ఉన్నానని, అప్పుడు విజయలక్ష్మి టీచర్ పెట్టిన శ్రద్ధ కారణంగా తాను నేడు కలెక్టర్ గా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులు బ్యాక్ బెంచ్ స్టూడెంట్ పై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ కోరారు. పేరెంట్స్ తో జవాబుదారీతనంగా పని చేయాలని అన్నారు.

జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా మాట్లాడుతూ, డీఎస్సీ పరీక్షలను విజయవంతంగా రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సమాజంలో టీచర్ చాలా ఉన్నతమైన వృత్తి, టీచర్ల కారణంగానే మనమంతా నేడు ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. విద్యార్థుల జీవితాలను మెరుగుపరచడం కోసం ఉపాధ్యాయులు చేసే పనులు గొప్ప ఫలితాలు సాధిస్తాయని, మన దగ్గర చదివే పిల్లలను సొంత పిల్లలుగా భావించాలని అన్నారు. మంచి మానవులుగా, భారత దేశ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు.

జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ, మన జిల్లాలో ప్రభుత్వం 516 మందిని డిఎస్సి-2024 ద్వారా ఎంపిక చేసి, ఉత్తర్వులు జారీచేసిందని, ఇందులో 481 మంది నూతనంగా ఉపాధ్యాయులుగా చేరడం జరిగిందని అన్నారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లాలోని విద్యార్థులకు మెరుగైన జీవితం అందించడంలో ఈ ఉపాధ్యాయులు ఎంతో తోడ్పాటు అందించాలని కోరారు.

సోమవరం గ్రామానికి చెందిన ఇందిర అనే ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ, తాను చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదివానని, సమాజంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ నేడు ఉపాధ్యాయురాలి గా ఎంపిక కావడం సంతోషంగా ఉందని, గోపాలపురంలో పోస్టింగ్ వచ్చిందని, ఇక నుంచి గోపాలపురం పాఠశాలలో టీచర్ గా పేరు సాధించేందుకు కృషి చేస్తానని అన్నారు. నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి, ప్రధానోపాధ్యాయులు, నూతన ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి...




**సి కే న్యూస్ యాదగిరిగుట్ట (మధు )అక్టోబర్ 18..** విద్యార్థి సమస్యలనుతక్షణమే పరిష్కరించకుంటే , ఉద్యమాలను ఉధృతం చేస్తాం

పి.డి.ఎస్.యూ.అర్థ శతోబ్దత్సవ సభలో రాష్ట్ర కార్యదర్శులు శ్రీకాంత్, నాగరాజు.

రాష్టంలో ఉన్న విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు పిలుపునిస్తామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ. రెండు రాష్ట్ర కమిటీల ప్రధాన కార్యదర్శులు ఎస్.వి. శ్రీకాంత్, నాగరాజులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

పి.డి.ఎస్.యూ. ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలేరు బస్టాండ్ నుండి దినేష్ గార్డెన్స్ వరకూ విద్యార్థులతో భారీ ర్యాలీ తీసి, అనంతరం పి.డి.ఎస్.యూ.జిల్లా అధ్యక్షులు ఆర్.ఉదయ్, మామిడాల ప్రవీణ్ ల అధ్యక్షతన అర్థ శతాబ్దోత్సవపు సభ నిర్వహించారు . ఈ సందర్భంగా శ్రీకాంత్, నాగరాజులు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో జార్జిరెడ్డి స్థాపించిన పి.డి.ఎస్.యూ. జంపాల చంద్రశేఖర ప్రసాద్, రంగవల్లి, మారోజు వీరన్న, కొలనుపాక ప్రాంతానికి చెందిన కోలా శంకర్ లాంటి ఎందరో అమరవీరుల త్యాగాలతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమస్యల కోసం కొట్లాడుతూ, ఎన్నో అక్రమ నిర్బంధాలను కేసులను భరిస్తూ ప్రభుత్వాలను ఎదురిస్తూ విద్యార్థులకు అండగా నిలిచిందనీ, సొంత రాష్టం తెచ్చుకున్నా విద్యార్థుల జీవితాలు మాత్రం మారలేదని, 10ఏళ్ల బి.ఆర్.ఎస్. ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తే, మేం న్యాయం చేస్తాం, విద్యార్థుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 10నెలలు గడుస్తున్నా విద్యార్థులను పట్టిచ్చుకోవడం లేదనీ, 6నెలలుగా గురుకుల హాస్టల్ అద్దె బకాయిలు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు హాస్టళ్లకు తాళాలు వేస్తే విద్యార్థులను రోడ్డున పడేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం మూటగట్టుకుందని, 3ఏళ్లుగా ఇంటర్ విద్యార్థులకు, 4ఏళ్లుగా డిగ్రీ విద్యార్థులకు ఫీ-రీఎంబెర్స్ మెంట్స్, స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో ప్రైవేటు డిగ్రీ యాజమాన్యాలు సమ్మెకు దిగాయని, స్కాలర్ షిప్పులు రాక యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, బడ్జెట్లో విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పి.డి.ఎస్.యూ. గా డిమాండ్ చేసినా కేవలం 7శాతం కేటాయించి, విద్యార్థులకు అన్యాయం చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు మూసేస్తూ కార్పొరేట్ స్కూళ్లకి కొమ్ముకాస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి గురుకుల హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్పులను వెంటనే విడుదల చేయాలనీ, శ్రీ చైతన్యా నారాయణ లాంటి కార్పొరేట్ సంస్థల ఫీజుల నియంత్రణకై చర్యలు తీసుకోవాలనీ, ప్రభుత్వ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కల్పించాలనీ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా రంగ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 24న ఉస్మానియా యూనివర్సిటీ టాగోర్ ఆడిటోరియంలో జరిగే రాష్ట్ర స్థాయి అర్థ శతాబ్దోత్సవ సభకు జిల్లా నుండి పూర్వ ప్రస్తుత విద్యార్థులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు ఆర్.జనార్దన్, ఎం.భిక్షపతి,పూర్వ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం నాగరాజు, బేజాడి కుమార్ , సహదేవ్, తొలితరం పి.డి.ఎస్.యూ. నాయకులు పూల నాగయ్య, కడకంచి కిష్టయ్య, మంద సోమరాజు, గడ్డం సిద్ధులు, ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, ఇ. కుమార్, పడాల శివ, కుమారస్వామి, బాలకృష్ణ, ఎం.మహేష్, ఆకుల కృష్ణ, మురళి, పరమేష్, ఇక్కిరి బీరయ్య, స్వేచ్ఛ, మధు, బర్మా బాబు, సిద్ధులు, సిహెచ్ రాజయ్య, నేరేడు స్వామి, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన ఆత్మీయ మిత్రునికి ఆర్థిక సాయం చేసిన


- ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 18** హుజూర్ నగర్ నుండి మట్టపల్లి వెళ్లే బై పాస్ రోడ్డు లో ఒక నెల క్రితం జరిగిన ప్రమాదంలో తెలంగాణ ఉద్యమ నాయకులు పోతబత్తిని శ్రీనివాస్ గాయపడటం జరిగింది , ఈ ప్రమాదంలో కుడి కాలుకు బలమైన గాయం కారణంగా కోదాడలో ప్రైవేట్ హాస్పిటల్లో కాలును తొలగించారు. శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమంలో తమతో చురుకుగా పాల్గొన్న ఆ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఈ విషయం తెలుసుకొని వారి మిత్రులు ఏర్పాటు చేసిన ఓపెన్ ఐస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ తరపున 5,000 రూపాయల ఆర్థిక సహాయం శుక్రవారం శ్రీనివాస్ స్వగృహంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై కోర్ట్ అడ్వకేట్ గా పనిచేస్తున్న డాక్టర్ భూక్యా కృష్ణ నాయక్ , సొసైటీ సభ్యులు సులువ శ్రీను, మట్టపల్లి రవీందర్ , షేక్ దస్తగిరి , షేక్ అబ్దుల్ మజీద్ , భూక్యా రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ బుక్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ మాతోటి మిత్రునికి జరిగిన సంఘటన మమ్ములను కలసి వేసిందని వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

## ఆధునిక నైపుణ్య కేంద్రాల్లో సీట్ల భర్తీకి చర్యలు చేపట్టాలి..

- రాష్ట్ర కార్మిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్ కుమార్
- ఆధునిక నైపుణ్య కేంద్రాల్లో సీట్ల భర్తీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన కార్మిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -18:** మారుతున్న కాలానుగుణంగా ప్రస్తుత ఉద్యోగ అవసరాల మేరకు రాష్టంలోని ప్రభుత్వ ఐటీఐ లను ఆధునిక నైపుణ్య కేంద్రాలుగా (అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్) తీర్చిదిద్దాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా ఐటీఐలలో క్రొత్త ట్రేడ్లు అందుబాటులోకి తెస్తున్నట్లు, వీటిలో సీట్ల భర్తీకి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర కార్మిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కార్మిక శాఖ ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో సీట్ల భర్తీపై సమీక్ష చేసి సూచనలు చేశారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు. ప్రస్తుత ప్రపంచంలో పోటీకి నిలబడి, ఉపాధిపొందాలంటే నైపుణ్యం ఎంతో అవసరమని ప్రిన్సిపల్ కార్యదర్శి అన్నారు. యువతలో అవగాహన కల్పించి, ట్రేడ్లపై, ట్రేడ్ల ద్వారా కలిగే ఉపాధి అవకాశాలపై విస్తృత ప్రచారం కల్పించి, సీట్ల భర్తీకి కార్యాచరణ చేయాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, జిల్లాలోని ఐటీఐ లలో 6 ట్రేడ్లకు సంబంధించి 172 సీట్లు ఉండగా, ఇప్పటికి 60 సీట్లు భర్తీ అయ్యాయని, మిగతా సీట్ల భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కార్మిక సహాయ కమీషనర్ కృష్ణవేణి, సహాయ కార్మిక అధికారులు వెంగమ్మ, రమేష్, చందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

### బి ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం డిమాండ్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18**

పెండింగ్ స్కాలర్షిప్ ఫీస్ రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని బిఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కత్తి నాగబాబు అన్నారు. ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని



రాష్టంలో గత మూడు ఏళ్ల నుండి రూ. 6వేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీ యంబర్స్మెంట్ విడుదల చేయాలని ముఖ్యంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఫీజు రీ ఎంబెర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారని కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్ జీతాలు ఇవ్వలేక సతమతమవుతున్నారని కళాశాల భవనాల అద్దెలు చెల్లించకపోతున్నారని కళాశాలలు మూసివేసుకునే పరిస్థితి వస్తుందని దాని ద్వారా విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని వెంటనే స్కాలర్షి షిప్ ని పంపించాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పథకాలతో సౌకర్యాల కల్పన చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ల్యాండ్రీ షాపు సందర్శించి సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -18** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, బాలసదనం ముందుగా ఉన్న ల్యాండ్రీ షాపు సందర్శించి, వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ల్యాండ్రీ షాపు నిర్వహిస్తున్న ఎన్. ఉపేందర్, అతని చెల్లెలు ఆర్. సంధ్య లను ల్యాండ్రీ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. రోజువారి సరాసరి సంపాదన, పిల్లలు, కుటుంబ పోషణ, ఎక్కడ నివాసం ఉంటుంది, పిల్లల చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వంత ఇల్లు లేనందున ఇందిరమ్మ ఇల్లు కు దరఖాస్తు చేసుకున్నట్లు వారు తెలిపారు. బిసి కార్పొరేషన్ ద్వారా ఋణం పొంది, షాపు వసతులు పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి కి ఆలోచన చేయాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, బాలల సంరక్షణ అధికారిణి విష్ణువందన, అధికారులు తదితరులు ఉన్నారు.

## స్వామివారికి నిత్య కళ్యాణం. స్వామివారి నిత్య రాబడి. రూ.19.91 లక్షలు.



**సి కే న్యూస్ యాదగిరిగుట్ట,(మదు )అక్టోబర్ 18..** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి యాదాద్రి క్షేత్రంలో భక్తులు ఆలయంలో జరిగిన నిత్య పూజల్లో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఆలయంలో సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించిన ఆలయ అర్చకులు. అభిషేకం అర్చన అనంతరం భక్తులకు సర్వదర్శనాలు కల్పించారు. స్వామివారి దర్శనం తో పాటు ఆలయంలో జరిగే సువర్ణ పుష్పార్చన , ప్రకార మండపంలో సుదర్శన నరసింహ హోమం, వేద ఆశీర్వచనంలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.సాయంత్రం జరిగే స్వామి అమ్మవార్ల వెండి జోడు సేవలను ఊరేగించారు. కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తులు దర్శించుకొని మ్రొక్కులు చెల్లించుకున్నారు. కళ్యాణకట్ట రూ.25,000, బ్రేక్ దర్శనం రూ.1,60,050, విఐపి దర్శనం రూ,75,000, ప్రసాద విక్రయశాల, రూ.6,18,290,స్వామివారి నిత్య రాబడి లో భాగంగా శుక్రవారం రోజున, రూ.19,91,286,ఆదాయ వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధానార్చకులు లక్ష్మణచార్యులు, వెంకటేశా చార్యులు, నరేష్ కుమార్ చార్యులు, సందీప్ కుమార్ చార్యులు, అరుణ్ కుమార్ చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని నిజాయితీతో పని చేయాలి
- పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు
- పెండింగ్ రెవెన్యూ అంశాలపై తహసిల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -18:**ప్రభుత్వంలో పని చేస్తున్నప్పుడు మన విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని, మనం చేసే పని వల్ల ప్రజల సమస్యలు దూరమవుతాయని, ఆ దృక్పథం మనలో నిరంతరం ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పెండింగ్ రెవెన్యూ అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మండల తహసీల్దార్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.

పెండింగ్ ఉన్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు, పెండింగ్ మీ సేవా దరఖాస్తులు, ధరణి దరఖాస్తులు, పెండింగ్ మ్యుటేషన్, ప్రభుత్వ స్థలాలు, కోర్టు కేసులు, మొదలగు అంశాలపై కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు పెండింగ్ ఉండటానికి వీలు లేదని, పలుమార్లు చెప్పినప్పటికీ దరఖాస్తులు పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

విధుల నిర్వహణలో తహసిల్దార్ లు అలసత్వం వహించడం పలుమార్లు గమనించామని, ఇదే ధోరణి కొనసాగితే ఖమ్మం జిల్లాలో పని చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఖమ్మం రూరల్ మినహా మిగిలిన మండలాల తహసిల్దార్లు, వరదల నేపథ్యంలో సర్టిఫికెట్లు కోల్పోయిన వారికి జారీ చేయడంలో ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిసిందని అన్నారు.

ప్రజల పట్ల మానవతా కోణం లేకుండా పని చేయడం దారుణమని అన్నారు. మనం ప్రజల కోసం మాత్రమే ఉన్నామని, ప్రజల కంటే మేం గొప్ప అనే భావన ఉంటే వెంటనే దానిని తొలగించుకోవాలని అన్నారు.

ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని నిజాయితీతో పని చేయాలని అన్నారు.

పెండింగ్ ఉన్న కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని, మండలంలో అధికంగా పెండింగ్ ఉన్న గ్రామాలకు ముందుగా రెవెన్యూ ఇన్స్పెక్టర్లను పంపి వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ప్రణాళిక ప్రకారం పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

నెలల తరబడి పెండింగ్ దరఖాస్తులు ఒకే రోజులో పరిష్కరిద్దాం అనుకునే దృక్పథం మారాలని, ఏ రోజు పని ఆ రోజు పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ధరణి సంబంధించి పెండింగ్ దరఖాస్తులు, ఎందుకు పెండింగ్ ఉన్నాయో కారణాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. బల్క్ సమస్యలు ఉంటే ముందుగా వాటిని పరిష్కరించాలని అన్నారు. మండలాల నుంచి ప్రజల ద్వారా రెవెన్యూ శాఖ, తహసిల్దార్ పని తీరుపై మంచి స్పందన లేదని అన్నారు. నిజాయితీతో పనిచేసే ఉద్దేశం ఉంటేనే ఖమ్మంలో పని చేయాలని, అవకతవకలకు పాల్పడాలనే ఆలోచన వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, కలెక్టరేట్ ఏ. ఓ. అరుణ, తహసిల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళ డెయిరీ ప్రాజెక్టును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి.....




- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -18:**
జిల్లాలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా డైరీపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మధిర అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు చేసుకొని దసరా పండుగ నాడు ఎర్రుపాలెం మండలంలో ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా పాల శీతలీకరణ యూనిట్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా డైరీ, ఎర్రుపాలెం మండల మహిళా సమాఖ్య గ్రామంలో పాలు సేకరించి విజయ డైరీ కి తరలించడం జరుగుతుందని, వీరికి సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయడం జరుగుతుందని అన్నారు.

మధిర నియోజకవర్గం పరిధిలో పాల ఉత్పత్తి పెంచే దిశగా గేదె, గడ్డి షెడ్డు ఉన్న పాడి రైతులకు పాడి పశువులు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మధిర అసెంబ్లీ పరిధిలోని ఐదు మండలాల్లో ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు సర్వే నిర్వహించి పాడి రైతులను గుర్తించారని, వీరికి పశువులు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

డిసెంబర్ లోపు పాడి రైతులకు పశువులు పంపిణీ ప్రక్రియ పూర్తి కావాలని, పాల ఉత్పత్తిని అంచనా వేస్తూ దానికి తగిన విధంగా పాల సేకరణ కేంద్రాలు, ఇతర సదుపాయాల కల్పనకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ప్రతి మండలంలో పాల ఉత్పత్తి అధికంగా ఉన్న గ్రామాలలో ముందుగా పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇక్కడి నుంచి బి.ఎం.సి పాల తరలింపు రూట్ లను గుర్తించాలని అన్నారు. పాల ఉత్పత్తికి అనుగుణంగా పాల శీతలీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించి అవసరమైన మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఉపాధి హామీ పథకం క్రింద పాల సేకరణ కేంద్రాలకు, పాల శీతలీకరణ కేంద్రాలకు అప్రోచ్ రోడ్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. 48 గంటల్లో చెల్లింపులు చేస్తే మన దగ్గరే అధికంగా పాడి రైతులు పాలు పోసే అవకాశం ఉంటుందని, దీనికి తగిన విధంగా పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి మండలంలో 5, 6 గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఉండాలని, ప్రభుత్వ స్థలాల్లో వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఎటువంటి ఆటంకాలు రాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు.

విజయా డైరీ గవర్నింగ్ బాడీ పనితీరును పరిశీలించి అదేవిధంగా ఇందిరా మహిళా డైరీ గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణుమనోహర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. మొహమ్మద్ నూరుద్దిన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెట్కతులు దళారులను నమ్మి మోసపోవద్దు





- ఆర్డీఓ శ్రీనివాసులు
- పిఎసిఎస్ ఆద్వర్యంలో దాన్యంకొనుగోలు కేంద్రం ప్రారంభం

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18:**రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆర్డిఓ శ్రీనివాసులు అన్నారు. హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో శ్రీనివాసులు ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యమును ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని గ్రేడ్ ఏ వన్ ధాన్యానికి 23 20 సాధారణ ధాన్యానికి 23 20 మద్దతు ధర తోపాటు సన్నఒడ్ల కు రూ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు దళాలను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఇన్చార్జి తాసిల్దార్ కె నాగేందర్ సివిల్ సప్లై డిటి రాజశేఖర్ సీఈవో పులిచింతల నరేందర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్లు దేవరం మల్లేశ్వరి రాయల వెంకటేశ్వర్లు గోసుల శ్రీనివాసు లచ్చిరాం నాయక్ మున్సిపల్ కౌన్సిలర్లు జక్కుల వీరయ్య జక్కుల శంభయ్య నాయకులు జక్కుల మల్లయ్య రైతులు మార్కెట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మంలో సందడి చేసిన "రాధే కృష్ణ" చిత్ర యూనిట్

- మా చిత్రాన్ని ఆదరించండి.
- విలేకరుల సమావేశంలో మూవీ నిర్మాత వూడుగు సుధాకర్.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ఖమ్మం నగరంలోని జడ్పి సెంటర్ లో ఉన్న ఆదిత్య థియేటర్ లో శుక్రవారం ఎస్.వి క్రియేషన్స్ బ్యానర్ పై చిత్రీకరించిన "రాధే కృష్ణ"(1980) సినిమా రిలీజ్ అయిన సందర్భంగా,చిత్ర యూనిట్ థియేటర్ లో సందడి చేసింది. మార్నింగ్ షో తర్వాత ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించడంతో థియేటర్ వద్ద బాణసంచా కాల్చి,కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా థియేటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన మూవీ ప్రొడ్యూసర్ వూడుగు సుధాకర్ ,డైరెక్టర్ ఇస్మాయిల్,హీరో ఎస్.ఎస్. సైదులు,హీరోయిన్ లు భ్రమరాంబిక తూటిక,అర్పిత లోహిత తో కలిసి మాట్లాడారు. ప్రేక్షకులు మా చిన్న సినిమాను అధరించాలని కోరారు.సినిమా షూటింగ్ పల్లెటూరి వాతావరణం లో చిత్రీకరించమని,న్యాచురల్ మూవీగా తెరకెక్కించినట్లు చెప్పారు.కుటుంబ సమేతంగా వచ్చి సినిమాను చూసేలా మూవీని చిత్రీకరించినట్లు నిర్మాత తెలిపారు.

ఇంకొన్ని థియేటర్ల లో సినిమాను రిలీజ్ చేస్తే బాగుండేదని ఆశాభావం వ్యక్తం చేశారు.తక్కువ బడ్జెట్ తో ప్రేక్షకులను మెప్పించే విధంగా,ప్రేమ,ఎమోషన్,కుటుంబ కథగా ఆధారం చేసుకుని చక్కటి సినిమాను ప్రేక్షకులకు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎల్ రాజా,డిఓపి ఇలియాజ్ పాషా,గోపి,స్టోరీ రైటర్ మాచర్ల రాజేష్,ఫైట్ మాస్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న సినీ నటుడు సుమన్....!



ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అర్చకులు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 18,**భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ప్రముఖ సినీ నటుడు సుమన్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన సినీనటి సుమన్ కి ఆలయం మర్యాదలతో వైదిక సిబ్బంది స్వాగతం పలికి ఉత్సవమూర్తుల ముందు శాస్త్రనామ పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం పాత్రికేయులతో సుమన్ మాట్లాడుతూ దక్షిణ యోధ్యలోనే ప్రసిద్ధిగాంచిన భద్రాచల దివ్య క్షేత్రం దర్శించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. శ్రీరామదాసు షూటింగ్ సమయంలో ఎక్కువ రోజులు ఈ ప్రాంతాల్లోనే గడిపానని ఆనాటి స్మృతులు నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. సినీ కెరియర్లో ఎన్నో వందల వేషాలు వేసినప్పటికీ శ్రీ రామదాసులో రామయ్యగా అన్నమయ్య లో వెంకటేశ్వర్లు గా పోషించిన పాత్రలు నా జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని స్పష్టం చేశారు. ఈ ప్రాంత ఆదివాసి ప్రజలు మర్మం కర్మం తెలియని అమాయకంగా జీవిస్తున్నారని శ్రీ రామదాసు సినీ మా షూటింగ్ సందర్భంలో వారితో అనేక విషయాలు పంచుకున్నానని గుర్తు చేశారు. అనంతరం పట్టణంలోని నన్నపనేని మోహన్ హైస్కూల్ ని సందర్శించి అక్కడ విద్యార్థులతో ముచ్చటించారు

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపీ సెంటర్లలో రైతులు ధాన్యం అమ్ముకోవాలి

- ప్రభుత్వం ప్రకటించిన 500రు బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలి
- తాసిల్దార్ మంగ




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి గ్రామంలో ఐకెపీ సెంటర్ లు ఏర్పాటు చేసి రైతుల నుండి ధాన్యం సేకరించే విదంగా మండలంలోని భక్కమంతుల గూడెం, పెదవీడు,కృష్ణ తండా మఠంపల్లి మండల కేంద్రం లలో ఐకెపీ సెంటర్ లను తాసిల్దార్ మంగ ప్రారంభించటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్లలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని వర్షాలు వస్తున్నాయి కదా ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఆగమై పోతుందేమోనని అరీబరీగా బయట వ్యక్తులకు అమ్మి మోసపోవద్దని ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురవడం వల్ల చెరువు కట్టలు తెగి వరద ఉధృతికి వందలాది ఎకరాలు నీట మునిగి కొట్టుకుపోయాయని కొద్దో గొప్పో పండిన పంటను ప్రభుత్వం ప్రకటించిన మంచి ధరకు రైతులు అమ్ముకోవాలని అన్నారు.

.ఇట్టి కార్యక్రమంలో మండలం అధికారులు పిఎసిఎస్ చైర్మన్ డైరెక్టర్లు నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ఇస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన కుంభం శేఖర్ ముదిరాజ్




**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 18:** షాద్ నగర్ పట్టణ కో కన్వీనర్ మరియు కాంగ్రెస్ యువజన నాయకుడు కుంభం కిషోర్ ముదిరాజ్ ఈ రోజు గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ తెలంగాణలో బీసీ కులగనన స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు మరియు వారి సామాజిక స్థితిగతుల గురించి తెలియజేస్తూ అట్టి అంశాలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని వినతి పత్రం అందజేశారు.. అదేవిధంగా సీనియర్ నాయకులు షబ్బీర్అలీ, కే కేశవరావు మొదలగు నేతలను ఈ సందర్భంగా కలిశారు..

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో మాకు లేదా ప్రాధాన్యత....?






- పార్టీ గెలుపుకై కష్టపడ్డ కార్యకర్తల మనోవేదన
- మంత్రి ఇలా కాలో 2 వర్గాలుగా మారి మండల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- పోటాపోటీగా అధికారులకు మెమొరండాలు
- జరుగుతున్న విషయాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి సమాచారం ఇచ్చిన ఓ నాయకులు
- ఎన్ని వర్గాలున్న ఎన్నికలు వస్తే ఉత్తమ్ సైనికులమే అంటున్న జండా మోసిన కార్యకర్తలు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 18**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాధపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మూకుమ్మడిగా వారి గ్రామం నుండి వివిధ వాహనాల్లో మఠంపల్లి మండల పరిషత్ కార్యాలయ అధికారులకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీలలో తమ వర్గము వారినే కమిటీలో సభ్యులుగా నియమించాలని శుక్రవారం మెమొరాండాన్ని అందజేశారు. అసలు విషయం ఏమిటంటే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కమిటీలలో నిజమైన నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించడం లేదని వారి ఆవేదన

గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి ఎవరికి వారే ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో మాకు ప్రాధాన్యత కల్పించాలని మేము పార్టీ గెలుపుకై కష్ట కాలంలో జెండాలు మోసి ఎన్నో ఇబ్బందులకు గురైనామని ఇప్పుడు అధికారం వచ్చాక మమ్ములను లెక్కచేయకుండా ఒంటెద్దు పోకడలతో ఇష్టమొచ్చినట్టు కొందరు నాయకులు చేస్తున్నారని ఆవేదన చెందుతూ పోటాపోటీగా మండల కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణ చేస్తూ శుక్రవారం అధికారులకు మెమోరండాలు సమర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ ఇటీవల ఇందిరమ్మ కమిటీలో, ఒక వర్గం వారు, గ్రామ శాఖ అధ్యక్షుడికి సమాచారం లేకుండా, సీనియర్స్ కి ప్రాధాన్యం లేకుండా, వాళ్లకి నచ్చిన వారిని, ఎన్నుకొని, పేర్లను మండల కార్యాలయానికి పంపించడం జరిగిందని రఘునాధపాలెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల పరిషత్ సూపరింటెండెంట్ అధికారికి అంతకు ముందు ఇచ్చిన పేర్లను రద్దు చేసి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎన్నుకోబడిన పేర్లను ఇందిరమ్మ కమిటీలో నియమించాలని కోరుతూ సూపరింటెండెంట్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో జరుగుతున్న విషయాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఓ నాయకులు సమాచారం కూడా ఇచ్చారని అతి త్వరలో అందరినీ పిలిచి మాట్లాడడం జరుగుతుందని సమాచారం మేధావి వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ గ్రామంలో ఎన్ని వర్గాలు ఉన్నా ఎన్నికలు వస్తే ఉత్తమ్ కుమార్ రెడ్డి సైనికులుగా నిలబడతామని పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ మాకు సముచిత స్థానం కల్పించాలని ఉద్దేశమే తప్ప ఇది పార్టీ వ్యతిరేక కార్యక్రమం కాదు అని పార్టీ గెలుపుకై రానున్న స్థానిక ఎన్నికల్లో కృషి చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొబ్బ రవీందర్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ సన్నగండ్ల పకీర అహ్మద్ పందిరి పుల్లారెడ్డి మహమ్మద్ జమీల్ నాయుడు లక్ష్మయ్య మాగం నరసింహారావు రెడబోతుల శ్రీనివాస్ రెడ్డి కిషన్ నాయక్ పెద్దారపు పున్నయ్య వెంకటనారాయణ బొబ్బ సీతారామరెడ్డి దేవపంగు అచ్చయ్య మన్సూర్ అలీ యాదగిరి సైదారావు నాయుడు సైదయ్య చలికంటి వెంకటేష్ సయ్యద్ నాగుల్ మీరా పిల్లుట్ల భద్రయ్య తోట కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 20 న నర్సంపేటలో జరుగు అరుణోదయ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి.

- అరుణోదయ సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కంకొండలరావు, మెంతెన కొండల రావు.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 18,**
అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఈనెల 20న నర్సంపేటలో నిర్వహిస్తున్నట్లు ఈ జనరల్ కౌన్సిల్ లో కవులు,కళాకారులు, రచయితలు,కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు జక్కం కొండలరావు,మెంతిన కొండలరావు విజ్ఞప్తి చేశారు. టేకుల పల్లి మండల కేంద్రంలో జనరల్ కౌన్సిల్ కు సంబంధించిన సన్నాహ క సమావేశాన్ని వారు నిర్వహించా రు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ నర్సంపేటలో డప్పు,కోలాట%శీ%,డోలి,గొంగడి తదితర కళాకారులతో భారీ ప్రదర్శన జరగనుందని వారు వివరించారు.
ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బి. నర్సింగ్,సహాయ కార్యదర్శి వీరమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్యం చేయడమే దేవుడిచ్చిన మాకు వరం

**బుగ్గ రెడ్డి హాస్పిటల్ ఘనంగా మొదటి సంవత్సరం వార్షికోత్సవం వేడుకలు**
**ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అందే బాబయ్య**





**సి కే న్యూస్ షాద్ నగర్ : ఆగస్టు 18:** షాద్ నగర్ ముఖ్య కూడలిలోని బుగ్గారెడ్డి హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది,ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే యాదవ్ హాజరైనారు. తాను మాట్లాడుతూ హాస్పిటల్ గుడి లాంటిది డాక్టర్లు దేవుళ్ళ తో సమానం అన్నారు. షాద్ నగర్ పట్టణ ప్రజలకు ఇతర ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు చేస్తూ వైద్యం అందిస్తున్న బుగ్గారెడ్డి కొడుకు అయినాపురం మనోహర్ రెడ్డి, హాస్పిటల్ చైర్మన్ మనుమలు డాక్టర్ ఏ. అనిరుద్ రెడ్డి (హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్) రెండవ మనుమడు డాక్టర్ ఏ. అక్షయ రెడ్డి, పేదలకు వైద్య సేవలు అందిస్తూ... తాతగారైన బుగ్గారెడ్డి గారి పేరు, ఆశయాలు, నెరవేర్చటానికి వైద్యం అందిస్తున్నారని వారిని అభినందించాలని అన్నారు. షాద్ నగర్ నడి పట్టణంలో బుగ్గారెడ్డి పేరు పైన హాస్పిటల్ పెట్టి తాతగారు ఆశయాలు నెరవేర్చుతున్నరని, వారికి ఎల్లప్పుడూ ఆశీస్సులు అందిస్తామని, పేదలకు తక్కువ డబ్బుతో సేవలు అందిస్తున్న డాక్టర్లను హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, మనోహర్ రెడ్డి, ని ఇద్దరు కుమారులను అభినందిస్తున్నానని అందే బాబయ్య అన్నారు. షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. తన తల్లి అనారోగ్యం పట్ల డాక్టర్ల వైద్యం పునర్జన్మ లాగా ఇచ్చిన వరం అనీ బుగ్గారెడ్డి కొడుకు మరియు మనుమలని అభినందించారు. ముఖ్య అతిథులు జ్యోతిని వెలిగించి మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కే. నరేందర్
ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్,
బిజెపి నాయకులు అందే బాబయ్య ,
యాదవ చారి , కౌన్సిలర్ శంకర్, గున్న భీమయ్య, బుగ్గారెడ్డి హాస్పిటల్ బృందం మరియు పట్టణ పెద్దలు పాల్గొన్నారు.

## అక్టోబర్ 21న ఖమ్మంలో జరిగే పి డి ఎస్ యు అర్ధ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



- సులానగర్ జడ్ పి హై స్కూల్ లో పోస్టర్ ఆవిష్కరణ

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 18,**
అక్టోబర్ 21న ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్లో మరియు అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో అర్థ శతాబ్దోత్సవాల సందర్భంగా సభను పిడిఎస్యు ప్రస్తుత పూర్వ విద్యార్థులు మేధావులు విద్యావంతులు పాల్గొని జయప్రదం చేయాలని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ అన్నారు. శుక్రవారం టేకులపల్లి మండలంలోని సులనగర్ జడ్ పి హై స్కూల్ నందు పిడిఎస్యు అర్థ శతాబ్దోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో 1972 లో ఉస్మానియా యూనివర్సిటీ లో విప్లవ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి నేతృత్వంలో పిడిఎస్ పురుడుపోసుకొని 74లో జె.సి.ఎస్ ప్రసాద్ నాయకత్వం లో పిడిఎస్యు ఆ గా ఆర్భవించి నేటికి 50 వసంతాలు పూర్తి చేసుంటున్న సందర్భంగా పి డి ఎస్ యు ఆధ్వర్యంలో అక్టోబర్ 21 ఖమ్మంలో, 24 న హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీ ఆడిటోరియం కేంద్రంలో అర్ధ శతాబ్దోత్సవ సభలను జరుపుతున్నామని ఈ సభలను ప్రజాస్వామికవాదులు పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కార్మిక వర్గంపై ప్రభుత్వాల యాజమానుల అణచివేత దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 18,**టేకులపల్లి మండలంలోని కేటిసి బాడీ బండ్ల జంక్షన్ వద్ద. టి యు సి ఐ లో ఐ ఎఫ్ టి యు విలిన. మహాసభ కరపత్రం పంచుతూ. ఐఎఫ్టియు టేకులపల్లి ఏరియా కమిటీ కార్యదర్శి. జరుపుల సుందర్. తెలంగాణ మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి. పాయం వెంకన్న. మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గంపై ప్రభుత్వాల యాజమానుల అణచివేత దోపిడీ పెరుగుతున్నది కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయి ఆర్థిక దోపిడీయే కాకుండా. మత ఉన్మాద. దృక్పథంతో పాసి స్ట విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నది కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది కార్మిక వర్గ ఐక్యతకు సమిష్టి ఉద్యమానికి దేశవ్యాపిత సంఘ నిర్మాణానికి ఐఎఫ్టియు పరితపించింది నిర్దేశించుకున్న లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేషించింది తమిళనాడు. కర్ణాటక. మహారాష్ట్ర. గుజరాత్. బెంగాల్. బీహార్. ఢిల్లీ. పంజాబ్. తదితర 14 రాష్ట్రాలలో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టి యు సి ఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) 14 రాష్ట్రాల్లో పని చేస్తుందని ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ దృష్టికి వచ్చిందని. టి యు సి ఐ నాయకత్వంతో చర్చించి ఉమ్మడి ప్రణాళికను ఆమోదించింది దేశవాపిత నిర్మాణానికై. ఐఎఫ్టియు టి యు సి ఐ లో విలీనం చేయడానికి ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధులు తీర్మానించారు. అక్టోబర్ 20. 2024న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు జనరల్ బాడీలో విలీన ప్రకటన చేయాలని నిర్ణయించారు ఈ బహిరంగ ప్రకటన తర్వాత టి యు సి ఐ గా తెలంగాణలో కొనసాగుతుంది. దీనిని కార్మికులు. మిత్రులు అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సాగర్. ఉపేందర్. రమేష్. మోహన్. ప్రవీణ్. నజీర్. తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో మెరిసిన భద్రాచలం గిరిజన గురుకుల బాలిక.

- అండర్ -18 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీ తేజ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 18,**
భద్రాచలం గిరిజన గురుకుల బాలికలు చదువులోనే కాదు ఆటల్లో కూడా అద్వితీయమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. గుంటూరు నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్ లో గత రెండు రోజులుగా జరుగుతున్న 35 వ సౌత్ జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో హెచ్ ఈసీ గ్రూప్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి.శ్రీతేజ 4,663 పాయింట్స్ తో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.
100 మీటర్స్ హార్డిల్, హైజంప్,షాట్ పుట్, 200 మీటర్స్ రన్, లాంగ్ జంప్, జావలిన్ త్రో,1 కిలో మీటరు తదితర 7 ఈవెంట్స్ లో ఈ విద్యార్థిని రాణించి గోల్డ్ మెడల్ సాధించటం విశేషం.
ఈ విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపల్ ఏ.పద్మావతి, స్టాఫ్ అభినందించారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్ , ఆర్.సి.ఓ శ్రీ కె నాగార్జున రావు, గిరిజన గురుకుల సొసైటీ అధికారుల పర్యవేక్షణ, ప్రోత్సాహం, కళాశాల పిడి పి ఈ టిల తర్ఫీదు తో తమ గిరిజన గురుకులం బాలికలు క్రీడల్లో రాణించటం సంతోషకరంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా శ్రీ తేజ క్రీడల్లో రాణించాలని ప్రిన్సిపాల్, స్టాఫ్ ఆకాంక్షించారు.

## వీసీలు మీకు! ఇన్చార్జులు మాకా!!

**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు :రాంబల్ నాయక్**



**సి కె న్యూస్ ప్రతినిధి:**కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీలో వీసీ పోస్టులు అగ్రవర్ణాలకు, ఇన్చార్జి పోస్టులు లంబాడీలకా! ఓట్లు లంబాడీలవి కావాలి అధికారం మీకా, తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటీలకు ఏసీలు ప్రకటించిన ప్రభుత్వం అగ్రవర్ణ వాళ్లకు విసిలుగా నియమించి ఒకే ఒక లంబాడి మహిళకు మహిళ యూనివర్సిటీ ఇన్చార్జిగా ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలపై చూపిస్తున్న వివక్ష అని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావటానికి లంబాడీల ఓట్లే కీలకమని అన్నారు. లంబాడి ఓట్లతోనే నల్లగొండ నుండి గెలిచిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిలు గెలిచింది లంబాడి ఓట్లతోనే అని గుర్తు చేశారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలవడానికి 55 పైగా నియోజకవర్గాల్లో లంబాడీల ఓట్లు గుండు గుత్తగా వేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డదని ఆయన గుర్తు చేశారు. కావాలనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడీలను అణగదొక్కడానికి కుట్ర చేస్తున్నారని, కార్పొరేషన్లు లంబాడీలకు ఇవ్వకపోవడం, ఎమ్మెల్సీలుగా లంబాడీలకు ఇవ్వకపోవడం, లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం లంబాడీలను అణగదొక్కాలని కుట్రపూరితంగా అని అనగదొక్కాలని కుట్రపూరితంగానే దురుద్దేశంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తుందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ భావిస్తుందని గుర్తు చేశారు. లంబాడి ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోచేతికి బెల్లం పెట్టి అరచేతి నాకిచ్చినట్లు ఉన్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎక్కడ చూసినా అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తూ లంబాడీలకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి రాజ్యాంగపరంగా, రిజర్వేషన్ పరంగా యూనివర్సిటీలలో మా లంబాడి ప్రొఫెసర్లకు వీసులుగా నియమించాలని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు.

## దేవాలయ పవిత్రతకు భంగం కలిగించ కుండా చూడాలని వినతి






**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 18**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట.. ఈ. ఓ గారికి కొండ క్రింద పాదాల వద్ద స్వామివారికి తరతరాలుగా జంతుబలి చేస్తున్నటువంటి ప్రాంతంలో అన్యమతస్తులు (ముస్లిం ) వారి యొక్క పద్ధతి అయినటువంటి హలాల్ ని చేయడంవల్ల దేవాలయ పవిత్రతకు భంగం వాటిల్లుతుందని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గౌరవ ఈ.వో గా రు వెంటనే స్పందించి ఒక బోర్డు ఏర్పాటు చేసి అక్కడ హలల్ చేయవద్దు అని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.
ధన్యవాదములు గౌరవ ఈవో గారికి

ధర్మో రక్షతి రక్షితః

(ధర్మాన్ని మనము అనుసరిస్తే ఆ ధర్మమే మనల్ని రక్షిస్తుంది".) – వాల్మీకి మహర్షి
నిజాలు తెలుసుకోండి... రేపటి భవిష్యత్తుకు మంచినీ ఇవ్వండి.